VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : బుధవారం,19.08.2026
సంపుటి : 09 సంచిక : 71 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

www.velthuru.com



మునుగోడు వెలుతురు ఆగస్టు 18: మంగళవారం రోజున మునుగోడు ఎస్ హెచ్ ఓ ఎం. శోభన్ బాబు గారిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించిన సురిగి నర్సింహా గౌడ్ కాంగ్రెస్ నల్లగొండ జిల్లా సీనియర్ నాయకులు

## ట్యాంక్ బండ్ పైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్నిఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి





- ఇది బహుజనుల తెలంగాణ. సామాజిక న్యాయం, జీవించడానికి స్వేచ్ఛ ఇందిరమ్మ పాలనలో ఉందని నిరూపించాం.
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన స్ఫూర్తిని పంచాలని చాలా కాలంగా గౌడ సోదరులు అడుగుతున్నారు.
- ముఖ్యమంత్రి హోదాలో నెక్లెస్ రోడ్డుకు వెళ్లి పరిశీలించాను. అక్కడ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలని సూచించాను.
- ట్యాంక్ బండ్ పైన ఉన్న పర్యాటక కార్యాలయాన్ని కూల్చివేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని సూచించాను.
- పర్యాటకులు, సందర్శకులు ట్యాంక్ బండ్ పైకి వచ్చినప్పుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ దర్శనం జరిగి, ఆయన స్ఫూర్తి వారిలో నిండాలని కోరుకున్నాను.
- బహుజనుల నుంచి పుట్టుకొచ్చిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఆయన తన కులం, కుటుంబం కోసం మాత్రమే పనిచేయలేదు.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ .. బహుజనులతో కలిసి దండయాత్ర చేసి గోల్కొండ కోటపై జెండాను ఎగురవేశారు. ఆయన స్ఫూర్తి ఎప్పటికీ తెలంగాణ ప్రజలకు ఉండాలి.

▶ మిగతా 4లో

## రైతుల అవసరాలకు అనుగుణంగా ఉద్యాన పరిశోధనలు జరగాలి: మంత్రి తుమ్మల

- పరిశోధన ఫలితాలు రైతుల చెంతకు చేరేలా ఆధునిక సాంకేతికతను వినియోగించాలి
- చిన్న, సన్నకారు రైతులే లక్ష్యంగా పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంపునకు ప్రత్యేక కార్యాచరణ అవసరం
- మూడు నాలుగేళ్లలో తెలంగాణలో 10 లక్షల ఎకరాలకు ఆయిల్‌పామ్ విస్తరణ లక్ష్యం
- శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన కళాశాల ప్రాంగణంలో హార్టి కల్చరల్ రీసెర్చ్ కాంప్లెక్స్ శంకుస్థాపన



కార్యక్రమంలో మంత్రి తుమ్మల.

2

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 18:**

రైతుల అవసరాలకు అనుగుణంగా ఉద్యాన పరిశోధనలు జరగాలని, శాస్త్రవేత్తలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాల్లో జరుగుతున్న పరిశోధనల ఫలితాలు రైతుల చెంతకు చేరేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన కళాశాల ప్రాంగణంలో హార్టికల్చరల్ రీసెర్చ్ కాంప్లెక్స్ కు మంత్రి శంకుస్థాన చేశారు.

## పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

- క్లీన్ ఎనర్జీ మ్యానుఫాక్చరింగ్ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలు, సీఈఓలకు పూర్ణహృదయంతో ఆత్మీయ ఆహ్వానం
- 2035 నాటికి 26,000 మెగావాట్ల సోలార్, 8,000 మెగావాట్ల విద్యుత్ నిల్వ సామర్థ్యమే లక్ష్యం



2

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

## పేదల ఇళ్ల నిర్మాణానికి పారిశ్రామిక తోడ్పాటు

- ఇందిరమ్మ ఇళ్లకు రూ.230 కే సిమెంట్ బస్తా
- పరిశ్రమల సామాజిక బాధ్యతకు మంత్రి పొంగులేటి ప్రశంసలు!

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సిమెంట్ పరిశ్రమలు భాగస్వాములు కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.



2

## ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేత ప్రారంభించుకున్నాం..

- బహుజనుల కోసం 376 సంవత్సరాల క్రితమే జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొఘల్ చక్రవర్తి ల మీద రాజ్యాధికారం సాధించారు..
- కొడితే గోల్కొండ కోటనే కొట్టాలని బహుజనులను ఏకం చేసి గోల్కొండ కోట ను ఏలిన ధీరుడు
- కులవృత్తులు మారిపోతున్నాయి
- మంగలి షాపులు బ్యూటీ పార్లర్ సెలూన్ లుగా మారుతున్నాయి..



- దోభిఘాట్ లు డ్రైక్లింగ్ సెంటర్లుగా మారుతున్నట్టు కల్లు బార్లు కూడా పెద్ద పెద్ద స్టార్ హోటల్స్ లో దొరికే విధంగా ప్రకృతి పరంగా ఉండే కల్లు గీతా కార్పొరేషన్ మరింత పటిష్టవంతం చేస్తాం..

11

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

## ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

- తాగునీటికే తొలి ప్రాధాన్యం పంటలకూ భరోసా కల్పించాలి
- ఆశలపై కాదు అందుబాటులోని జలాల ఆధారంగానే విడుదల నిర్ణయాలు
- కృష్ణా బేసిన్‌లో 76.63 శాతం.. గోదావరి బేసిన్‌లో 68.1 శాతం నిల్వలు
- నాగార్జునసాగర్‌లో



164 టీఎంసీల నీరు — ఇంకా 47 శాతం వరద జలాలకు అవకాశం

- సింగూరు మరమ్మతులకు అత్యధిక ప్రాధాన్యం

11

## గతంలో చెప్పినట్లు రేవంత్ రెడ్డి కాదు రేవంత్ గౌడ్



- బహుజనుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు
- నానుడిని ఉద్దేశించి... పుడితే రాజే పుట్టాలి లేదా గౌడ పుట్టాలి
- రేవంత్ గౌడ్ గా బహుజనులకు అండగా ఉండాలి
- గౌడ్ లు తలుచుకుంటే మరో ఐదు సార్లు ప్రభుత్వం ఏర్పడుతుంది
- సర్దార్ సర్వాయి పాపన్న నిరుపేద కుటుంబంలో పుట్టి గోల్కొండ కోటను జయించారు
- మహనీయుల విగ్రహాలు రేవంత్ గౌడ్ కృషి వల్ల వచ్చాయి
- గతంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం స్థలం సీఎం రేవంత్ చూపించారు
- నేడు అక్కడే విగ్రహం ఆవిష్కరించుకున్నాం
- సరదాగా.. కల్లు రుచి చూడాలని సీఎం రేవంత్ గారికి విజ్ఞప్తి
- కల్లు గీత కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- కల్లు గీత కార్మికులను ప్రోత్సహించాలని సీఎం రేవంత్ కి విజ్ఞప్తి
- టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

## ఏజెన్సీ ప్రాంతాలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క

- గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు లీడ్ తీసుకోవాలి
- పిసా చట్టం కల్పించిన ప్రత్యేక అధికారాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుంది



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

3

## ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపునకు కుట్ర బీజేపీ కేంద్ర ప్రభుత్వంపై మంత్రి జూపల్లి ధ్వజం

- తెలంగాణలో భారీగా ఓట్లు తొలగించే ప్రమాదం కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి
- మన ఓటు మనమే కాపాడుకోవాలి: కాంగ్రెస్ శ్రేణులకు జూపల్లి పిలుపు
- అర్హులైన ఓటర్ల పేర్లు అనమాలీస్ జాబితాలో ఉండొచ్చు
- నోటీసుల కోసం ఎదురుచూడొద్దు.. ఆధారాలతో ఫారం-7 సమర్పించాలి
- బూత్ స్థాయి నుంచి సమీక్షలు నిర్వహించాలి: జూపల్లి
- ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంది





11

ఆధారాలతో ఫారం-7 సమర్పించాలి: మంత్రి జూపల్లి

## రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలి

- పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయాలి
- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



3

- గాంధీభవన్‌లో ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ, జిల్లా అధ్యక్షుల ఎన్నికలపై ఎగ్జిక్యూటివ్ సమావేశం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

## బహుజనుల కేంద్రంగా మోదీ పాలన

- కోట్ల మంది బహుజన కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న నరేంద్రుడు
- బహుజనులకు రాజ్యాధికారం ఇచ్చింది బీజేపీనే



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 18:**

2

▶ మిగతా 11లో

# పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

- హైటెక్స్‌లో 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ & ఎక్స్ పో 2026'ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

తెలంగాణ రాష్ట్రం అన్ని రకాల పెట్టుబడిదారులను ప్రోత్సహించే స్వర్గధామమని, క్లీన్ ఎనర్జీ రంగానికి నిలయంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. హైదరాబాద్‌లోని హైటెక్స్, నోవాటెల్ లో రెండు రోజుల పాటు జరగనున్న 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ & ఎక్స్ పో 2026'ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సమ్మిట్ కు విచ్చేసిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు మరియు సాంకేతిక నిపుణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం ప్రసంగించారు."పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలు, సీఈఓలు... మీ అందరినీ ఆహ్వానిస్తున్నాను, రండి. తెలంగాణ అన్ని రకాల పెట్టుబడిదారులను ప్రోత్సహించే రాష్ట్రం, ఇది పెట్టుబడిదారులకు ఒక స్వర్గధామం. మన సమృద్ధిని పంచుకోవడానికి మరియు కలిసి ఎదగడానికి మిమ్మల్ని పూర్ణహృదయంతో ఆహ్వానించడానికి ఈ రాష్ట్రం సిద్ధంగా ఉంది" అని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఇంధన రంగంలో మార్పు అనేది కేవలం విద్యుత్ ఉత్పత్తి మూలాన్ని మార్చడం మాత్రమే కాదని, అది సమగ్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్నే మార్చే విప్లవాత్మక ప్రక్రియ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణను కేవలం స్వచ్ఛమైన ఇంధనాన్ని వినియోగించే రాష్ట్రంగా మాత్రమే కాకుండా, ప్రపంచ క్లీన్ ఎనర్జీ రంగానికి అవసరమైన సాంకేతికతలను తయారు చేసే ప్రధాన కేంద్రంగా నిలపాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూనే, పర్యావరణ పరిరక్షణను సాధించేలా ప్రణాళికలు రూపొందించామని డిప్యూటీ సీఎం వివరించారు. ఇందులో భాగంగా 2030 నాటికి 20,000 మెగావాట్లు, 2035 నాటికి 26,000 మెగావాట్లకు పైగా సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంచనున్నట్లు తెలిపారు. అలాగే పునరుత్పాదక ఇంధనానికి అత్యంత కీలకమైన 'విద్యుత్ నిల్వ' సామర్థ్యాన్ని కూడా భారీగా విస్తరిస్తున్నామని చెప్పారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా 2030 నాటికి 3,800 మెగావాట్లు, 2035 నాటికి 8,000 మెగావాట్ల నిల్వ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామన్నారు. హైదరాబాద్‌లోని ఐటీ, AI నైపుణ్యాలను ఉపయోగించి భవిష్యత్తు విద్యుత్ గ్రిడ్‌ను డిజిటల్ నెట్‌వర్క్‌గా మారుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో ఏర్పాటు చేయబోయే AI డేటా సెంటర్ కోసం ప్రత్యేకంగా 100 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్లాంట్‌ను అనుసంధానిస్తున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు 2030 నాటికి ఏటా 4 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, 2035 నాటికి 12,000 EV ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సోలార్, విండ్, బ్యాటరీ ఉత్పత్తులను ఇక్కడే తయారు చేసే కంపెనీలకు మూలధన సాయం, SGST రీయింబర్స్‌మెంట్, విద్యుత్ సుంకం మినహాయింపులతో పాటు TG–iPASS ద్వారా వేగవంతమైన అనుమతులు ఇస్తున్నామని వివరించారు. ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతోనే ఈ ఇంధన విప్లవం సాధ్యమవుతుందని, తెలంగాణతో కలిసి నడవాలని పారిశ్రామికవేత్తలకు డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ ను ఆయన సందర్శించారు. డిప్యూటీ సీఎం వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ తదితరులు ఉన్నారు.

# పేదల ఇళ్ల నిర్మాణానికి పారిశ్రామిక తోడ్పాటు

మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్ ధరల తగ్గింపుపై ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశమయ్యారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవితం, సామాజిక భద్రత, ఆత్మగౌరవాన్ని కల్పించే మహాయజ్ఞమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా (హైదరాబాద్ మినహా) మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే గణనీయ సంఖ్యలో 85 శాతం ఇళ్ల శ్లాబులు పూర్తయ్యాయని, మిగిలిన 15 శాతం ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. రెండో విడతలో నియోజకవర్గానికి రెండు వేల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లు మంజూరు చేశాం. అలాగే క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ కు శ్రీకారం చుట్టాం. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా 100 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టడం లేదని, ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఎంతటి ఆర్థిక భారం పడినా పేదల ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రతి లబ్ధిదారుడికి నిర్మాణ పురోగతికి అనుగుణంగా విడతల వారీగా ప్రతి సోమవారం పారదర్శకంగా నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటిలో నివసించే వరకు ప్రభుత్వం తన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ బృహత్తరమైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన సిమెంట్‌ను తక్కువ ధరకే అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలు కలిసి పనిచేస్తే తెలంగాణలో గుడిసె లు లేని రాష్ట్రం లక్ష్యాన్ని త్వరితగతిన సాధించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి వర్గం సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పేదవాడికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయమందిస్తే ప్రభుత్వంతో పాటు పరిశ్రమల యాజమాన్యాలను కూడా చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని అన్నారు. మంత్రిగారి విజ్ఞప్తి మేరకు ఒక్కో బస్తాను 230 రూపాయిలకు ఇవ్వడానికి యాజమాన్యాలు అంగీకరించాయి. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పరిశ్రమల యాజమాన్యాలతోపాటు హౌసింగ్ సెక్రటరీ వి.పి.గౌతమ్ పాల్గొన్నారు.

# శాసన మండలి ఎథిక్స్ కమిటీ (2026-27) ప్రాథమిక సమావేశం నిర్వహణ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

శాసన మండలి ఎథిక్స్ కమిటీ (2026–27) ప్రాథమిక సమావేశం మంగళవారం కౌన్సిల్ కాన్ఫరెన్స్ హాల్‌లో శాసన మండలి ఛైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ ఛైర్మన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ డిప్యూటీ ఛైర్మన్ శ్రీ బండా ప్రకాష్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజా ప్రతినిధుల ప్రవర్తనలో పారదర్శకత, జవాబుదారీతనం, న్యాయం, సమానత్వం వంటి విలువలను మరింత బలోపేతం చేయడమే ఎథిక్స్ కమిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.మండలి సభ్యులు, అధికారులు, సిబ్బందికి నైతిక విలువలపై అవగాహన కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు కమిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ఎవరూ ఎక్కడ ఉండాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని, రాజకీయాల్లో సద్విమర్శ అవసరమే కానీ విమర్శలు హద్దులు దాటకూడదని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, నైతిక ప్రమాణాల పరిరక్షణకు కమిటీ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు.ప్రజా సంక్షేమమే ప్రజా ప్రతినిధుల ప్రధాన ధ్యేయంగా ఉండాలని, శాసనసభ మరియు శాసన మండలి సభ్యులు సమాజానికి ఆదర్శప్రాయంగా వ్యవహరించాలని సూచించారు. దేశానికి ఆదర్శంగా నిలిచే విధంగా శాసనసభ సమావేశాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.సభ్యుల సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ఆయన, సభా చర్చల్లో భాషా వినియోగం విషయంలో కూడా సభ్యులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.నైతిక ప్రమాణాల అమలు, శాసన వ్యవస్థ గౌరవం, ప్రజల విశ్వాస పరిరక్షణ దిశగా ఎథిక్స్ కమిటీ సమర్థవంతంగా పనిచేస్తుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.ప్రివిలేజ్ కమిటీ సభ్యుల హక్కుల గురించి ఏ రకంగా కృషి చేస్తుందో అలాగే ఎథిక్స్ కమిటీ సభ్యుల విలువలను ప్రతిబించేలా పని చేసేందుకు ఎథిక్స్ కమిటీ కృషి చేస్తుందని అన్నారు..చట్ట సభలో ఉండే సభ్యుల పనితీరును ప్రజలు లోతుగా గమనిస్తారని మనం హుందాగా విలువలను కాపాడుకుంటూ పని చేయాలని సూచించారు.




# రైతుల అవసరాలకు అనుగుణంగా ఉద్యాన పరిశోధనలు జరగాలి: మంత్రి తుమ్మల

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యాన రంగానికి కొత్త దిశను చూపే చారిత్రాత్మక ఘట్టంగా ఈ పరిశోధనా సముదాయం నిలుస్తుందని అన్నారు. ఇప్పటి వరకు విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు, ప్రయోగ శాలల్లో ఎన్నో విలువైన పరిశోధనలు జరిగినప్పటికీ వాటి ఫలితాలు రైతులకు ఆశించిన స్థాయిలో చేరడం లేదని మంత్రి అన్నారు. గతంలో పరిశోధన ఫలితాలను రైతులకు చేరవేయడానికి రేడియో, టెలివిజన్ వంటి పరిమిత మార్గాలు ఉండేవని, ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి శక్తివంతమైన మాధ్యమాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పరిశోధనల ఫలితాలను వీడియోలు, షార్ట్ ఫిల్మ్‌లు, సోషల్ మీడియా ద్వారా రైతులకు చేరేలా శాస్త్రవేత్తలు, విశ్వవిద్యాలయాలు, ఉద్యాన శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రాష్ట్ర వ్యవసాయ భూమిలో ఉద్యాన పంటలు సుమారు 6 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, వ్యవసాయ స్థూల విలువలో వాటి వాటా 26 శాతం, సుమారు రూ.30,346 కోట్లుగా ఉందని తెలిపారు. ఉద్యాన రంగం రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నందున పరిశోధన, సాంకేతికత, విస్తరణ సేవలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తిలో సుమారు 70 శాతం లోటు ఉందని, ఇతర రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండటం ఆందోళనకరమని మంత్రి అన్నారు. రాష్ట్రంలోనే డిమాండ్ ఉన్న కూరగాయలు, ఉద్యాన పంటలను పండించేలా ప్రతి జిల్లా, మండల కేంద్రాల్లో డెమాన్స్ట్రేషన్ ప్లాట్లను ఏర్పాటు చేయాలని కోరారు. రైతులు ప్రత్యక్షంగా పంటలను, దిగుబడులను, ఆదాయ అవకాశాలను చూసి నేర్చుకునేలా ఫీల్డ్ డెమాన్స్ట్రేషన్లు నిర్వహిస్తే ఉద్యాన పంటల విస్తీర్ణం, ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని చెప్పారు.చిన్న, సన్నకారు రైతుల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు జరగాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సుమారు 70 లక్షల మంది రైతుల్లో దాదాపు 90 శాతం మంది చిన్న రైతులేనని, రెండు మూడు ఎకరాల భూమి కలిగిన రైతులు ఖరీదైన యంత్రాలు లేదా భారీ పెట్టుబడులతో కూడిన సాంకేతికతను స్వయంగా స్వీకరించలేరని అన్నారు. అందువల్ల తక్కువ ఖర్చుతో, చిన్న కమతాల్లో అమలు చేయగల సాంకేతికత, యంత్రాలు, సాగు పద్ధతులపై పరిశోధనలు జరగాలని సూచించారు.రైతుల జీవితాల్లో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలు చూపేలా గ్రామీణ యువతలో ఉన్న సృజనాత్మకతను కూడా ప్రోత్సహించాలని మంత్రి అన్నారు. వ్యవసాయ కుటుంబాలకు చెందిన యువత తమ తల్లిదండ్రుల కష్టాలను తగ్గించేందుకు స్వయంగా యంత్రాలు, పరికరాలను రూపొందిస్తున్నారని, ఇలాంటి ఆవిష్కరణలను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ ఇప్పటికే ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో దేశంలోనే ముందంజలో ఉందని మంత్రి తెలిపారు. రానున్న మూడు నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆయిల్‌పామ్ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు తీసుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆయిల్ పామ్‌తో పాటు కోకో, జాపత్రి తదితర అంతర పంటల ద్వారా రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. రైతులు ప్రత్యక్షంగా చూసి నేర్చుకునేలా ఈ పద్ధతులను పరిశోధనా కేంద్రాలు, డెమాన్ స్ట్రేషన్ ఫారాల్లో ప్రదర్శించాలని సూచించారు.ఉద్యాన పరిశో ధ నలను కేవలం ప్రయోగశాలలకే పరిమితం చేయకుండా రైతుల పొలాల్లోకి తీసుకెళ్లాలని మంత్రి అన్నారు. కూరగాయలు, పూలు, ద్రాక్ష, ఔషధ, సుగంధ పంటలపై పరిశోధనలను ఒకే గొడుగు కింద సమన్వయం చేసేందుకు హార్టికల్చరల్ రీసెర్చ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం కీలకమైన ముందడుగు అని తెలిపారు. ఉద్యాన పంటల్లో ఉత్పత్తి పెంచ డంతో పాటు పంట అనంతర నష్టాలను తగ్గించడంపైనా పరిశోధనలు అవసరమని మంత్రి చెప్పారు. పంట చేతికొచ్చే సమయంలో ధరలు పడిపోవడం లేదా ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు నష్టపోకుండా పంట అనంతర నిర్వహణ వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు అధికంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా శాస్త్రీయ సూచనల మేరకు సమతుల్య ఎరువు ల వినియోగం, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించే లా పరిశోధనా సంస్థలు, వ్యవసాయ శాఖ అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. పంటల్లో రసాయన అవశేషాలను తగ్గించి నాణ్యమైన ఉత్పత్తులను అందించగలిగితే దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ మార్కెట్లలో కూడా తెలంగాణ పంటలకు మరింత డిమాండ్ ఏర్పడుతుందని అన్నారు.నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే ఆధునిక సాగు పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని మంత్రి అన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగు విధానాలు భవిష్యత్ వ్యవసాయానికి ఎంతో అవసరమని, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించే పద్ధతులను పరిశోధించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాల్లో కూడా తమ కార్యకలాపాలను విస్తరించాలని మంత్రి కోరారు. ప్రభుత్వానికి చెందిన సీడ్ ఫారాలు, ఇతర అందుబాటులో ఉన్న భూములను వినియోగించుకొని జిల్లాల వారీగా పరిశోధన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. రైతులు తమ ప్రాంతంలోనే కొత్త పంటలు, ఆధునిక సాగు పద్ధతులను ప్రత్యక్షంగా చూసి స్వీకరించే అవకాశం కల్పించాలని అన్నారు.వ్యవసాయమే భవిష్యత్తు అని మంత్రి పేర్కొన్నారు. కరోనా సమయంలో అన్ని రంగాలు దాదాపు నిలిచిపోయినా రైతు వ్యవసాయాన్ని మాత్రం ఆపలేదని గుర్తుచేశారు. భవిష్యత్ తరాలకు వ్యవసాయాన్ని మరింత ఆకర్షణీయమైన, లాభదాయకమైన వృత్తిగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ తదితర అనుబంధ రంగాలన్నీ రైతు కేంద్రంగా పనిచేయాలని, రైతు కష్టాన్ని ఎలా తగ్గించాలి, ఆదాయాన్ని ఎలా పెంచాలి అనే దృక్పథంతో పరిశోధనలు, విధానాలు రూపొందించాలని పిలుపునిచ్చారు.రైతులకు నాణ్యమైన విత్తనాల సమస్యను పరిష్కరించేందుకు విత్తన ప్రాసెసింగ్ యూనిట్, మహిళా రైతులు, గ్రామీణ యువతకు శిక్షణతో పాటు కొత్త వ్యాపార అవకాశాలను కల్పించేందుకు మష్రూమ్ ఉత్పత్తి యూనిట్ వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.ప్రతి మూడు సంవత్సరాలకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని పరిశోధనా ఫలితాలను క్షేత్రస్థాయిలో అమలు చేసే విధంగా యూనివర్సిటీ, పరిశోధనా కేంద్రాలు, వ్యవసాయ–ఉద్యాన శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు.

# బహుజనుల కేంద్రంగా మోదీ పాలన

- నరేంద్రమోదీకి ప్రధాని పదవి అప్పగించడమే నిదర్శనం
- 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా ప్రధాని అయ్యారా?

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో బహుజనుల అభివృద్ధి, సంక్షేమమే కేంద్రంగా నరేంద్రమోదీ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బహుజనులకు రాజ్యాధికారం అప్పగించిన ఘనత కూడా బీజేపీదేనన్నారు. నరేంద్రమోదీకి ప్రధాని పదవి అప్పగించడమే ఇందుకు నిదర్శనమన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, బీజేపీ కార్పోరేటర్లు, స్థానిక నేతలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ రేకుర్తిలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులోని ముఖ్యాంశాలు... సామాన్య కల్లుగీత కుటుంబంలో పుట్టి నాటి మొగల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసామాన్యుడు, వెన్నుచూపని వీరుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. తాటిచెట్టు ఎక్కి కల్లుగీసే వృత్తి నుండి గొల్లకొండ కోటపై జెండా ఎగరేసిన తొలి తెలుగు బహుజన చక్రవర్తి, బహుజనుల ఆశాదీపం సర్దార్ సర్వాయి పాపన్న. ఈరోజు పాపన్న జయంతి సందర్భంగా మనమంతా ఆయనను స్మరించుకోవడం నాకెంతో సంతోషంగా ఉంది. సర్దార్ సర్వాయి పాపన్న సర్వాయి పాపన్నకు ఆనాడు సిద్ధాంతాలు తెలియవు. ప్రపంచ విప్లవాల అధ్యయనం అసలే లేదు. ఉన్నత రాజరిక వంశ పారంపర్యం లేదు. అతి సామాన్య కల్లుగీత కుటుంబం పాపన్నది. కానీ ఆనాటి మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలనను, స్థానిక జమిందారులు, జాగీర్ దారులు, దేశ్ ముఖ్ లు, భూస్వాముల దోపిడిని, దౌర్జన్యాలకు విసిగిపోయి ఎదిరించడానికి అతను చేసిన సాహసం ఎనలేనిది. ఒక్కనితో ప్రారంభమైన సర్దార్ పాపన్న పోరాటం సబ్బండ కులాల పీడిత ప్రజలను సమీకరించుకొని 12 వేల సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని.. గెరిల్లా పోరాటాలు చేస్తూ తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడు. ఛత్రపతి శివాజీ మహరాజ్, సర్దార్ సర్వాయి పాపన్న దాదాపు సమకాలీనులే. ఇద్దరూ సామాన్య కుటుంబంలో పుట్టినోళ్లే. మొఘల్ చక్రవర్తులను ఎదిరించి రాజ్యాలను స్వాధీనం చేసుకున్న వాళ్లే. కానీ ఛత్రపతి శివాజీకి దేశ చరిత్రలో దక్కిన స్థానం సర్దార్ సర్వాయి పాపన్నకు దక్కకపోవడం బాధాకరం. తాడిత, పీడిత ప్రజల కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టి రాజ్యస్థాపన చేసిన సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దేశంలో బహుజనులకు రాజ్యాధికారం అప్పగించిన ఘనత భారతీయ జనతా పార్టీదే. బీసీ బిడ్డ నరేంద్రమోదీకి ప్రధాని పదవి అప్పగించడమే ఇందుకు నిదర్శనం. గత 12 ఏళ్లుగా దేశంలో బహుజనుల అభివృద్ధి, సంక్షేమమే కేంద్రంగా నరేంద్రమోదీ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తోంది. ఫలితంగా బడుగు, బహుజనుల చేతిలో బ్యాంకు ఖాతా వచ్చింది... బహుజనుడి ఇంటికి మరుగుదొడ్డి వచ్చింది...బహుజనుడి ఇంటికి గ్యాస్ వచ్చింది... బహుజనుడి కుటుంబానికి ఇల్లు వచ్చింది... బహుజనుడి బిడ్డకు స్కాలర్‌షిప్ వచ్చింది... బహుజనుడి చేతికి రుణం వచ్చింది... బహుజనుడి వృత్తికి ఆధునిక పనిముట్లు వచ్చాయి... ముఖ్యంగా బహుజనుడి జీవితంలో 'నేను కూడా ఎదగగలను' అనే ఆత్మవిశ్వాసం వచ్చింది!" రాజ్యాంగబద్దంగా జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ను ఏర్పాటు చేసి ఓబీసీ లకు రాజ్యాంగపరమైన గౌరవం దక్కింది. బహుజనుల సమస్యలను వినే కమిషన్ మాత్రమే కాదు... బహుజనుల హక్కులను కాపాడే రాజ్యాంగ సంస్థను మోదీ ప్రభుత్వం బలోపేతం చేసింది. ఓబీసీ లకు 27% రిజర్వేషన్ కల్పించింది. నీట్ సహా వృత్తి విద్యా కోర్సుల్లో 27 శాతం సీట్లు బహుజనులకే దక్కేలా చేసింది. తద్వారా ఒక బహుజన కుటుంబంలో డాక్టర్ పుట్టడం అంటే... అది ఒక్క విద్యార్థి విజయం మాత్రమే కాదు ఆ కుటుంబం తరతరాల ఆర్థిక స్థితిని మార్చే విప్లవం. ఇవేగాకుండా PM–YASASVI ద్వారా బహుజన విద్యార్థులకు వేల కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్ అందిస్తూ అండగా నిలిస్తోంది. PM విశ్వకర్మతో బహుజనుల సంప్రదాయ వృత్తులకు గౌరవం తెచ్చింది. వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, స్వర్ణకారుడు, క్షురకుడు, దర్జీ, మేస్త్రీ, చాకలి తదితర 18 సంప్రదాయ వృత్తులను PM Vishwakarma పరిధిలోకి తీసుకు రావడమే కాకుండా 5 వేల కోట్ల రూపాయల రుణాల విలువైన పనిముట్లు అందించి దాదాపు 30 లక్షల మందికి లబ్ది చేకూర్చింది. PMEGP ద్వారా స్వయం ఉపాధికి బ్యాంకు రుణాలందిస్తూ దాదాపు 33 లక్షల ఉద్యోగాలు సృష్టించింది. PM SVANidhi ద్వారా వీధి వ్యాపారికి గౌరవం కల్పించింది. రోడ్డుపై చిన్న బండి పెట్టుకుని జీవించే వ్యక్తి కూడా ఆర్థిక వ్యవస్థలో ఒక వ్యాపారవేత్తే అనే భావనను PM SVANidhi బలపరిచింది. 2026 మే నాటికి 17 వేల 710 కోట్ల రూపాయల రుణాలిచ్చి 75 లక్షల 27 వేల మందికి లబ్ది కల్పించింది. కాంగ్రెస్ పార్టీ మాత్రం బహుజనుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహించింది. ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని 50 ఏళ్లకుపైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క బహుజన బిడ్డను కూడా ప్రధానమంత్రిని, ముఖ్యమంత్రిని చేయలేకపోయింది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం ఏటా 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారు. బీసీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధ హోదా ఇస్తామన్నారు? అత్యంత వెనుకబడిన ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అన్నారు. వాళ్ల సమస్యలకు ప్రత్యేక బడ్జెట్ అన్నారు. ఇందులో ఏ ఒక్క హామీని అమలు చేయకుండా బహుజనులను దారుణంగా మోసం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చే స్తామన్నారు. కేబినెట్ లో ఎంత మంది బీసీలున్నారు? ఎంత మందికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టిక్కెట్లు ఇచ్చారు? ఎంత మందికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించారు. అంతెందుకు సీఎంఓలో ఎంత మంది బీసీ ఉన్నతాధికారులు ఉన్నారో? వివిధ శాఖల ఎంత మంది బహుజ న బిడ్డలను నియమించారో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి.

# ప్రజా ఉద్యమాలకి చిరునామా గద్దర్

- ఆయన సాధారణ వ్యక్తి కాదు శక్తి పీడిత ప్రజల గొంతుక

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

"ప్రజా యుద్ధ నౌక గద్దర్" డాక్యుమెంటరీ పోస్టర్ ను మంగళవారం ఉదయం హైదరాబాద్ లోని నివాసంలో రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో గద్దర్ కుమార్తె,సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెల,దర్శక నిర్మాతలు,సాంకేతిక నిపుణులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజా ఉద్యమాలకి చిరునామా గద్దర్ అని కొనియాడారు."గద్దర్ కేవలం ఒక వ్యక్తి కాదు... తెలంగాణ పీడిత ప్రజల గొంతుక. తన ఆట, పాటలతో ఉద్యమంలో కోట్లాది మంది ప్రజలను ఏకం చేసిన మహనీయుడు.ఆయన చిరస్థాయిగా నిలిపోతుంది." అన్నారు.గద్దర్ అన్న అంటే తనకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక అభిమానమని,ఆయన పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ సినీ అవార్డులు ఇస్తున్నదని గుర్తు చేశారు.గద్దర్ లాంటి మహనీయుడి డాక్యుమెంటరీ తీసుకువచ్చే ప్రయత్నం అభినందనీయమని గద్దర్ కుమార్తె, సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెల ను,చిత్ర నిర్మాతలు, దర్శకులు మరియు నటీనటులను మంత్రి ప్రశంసించారు. గద్దర్ జీవితంలో ఎవరికీ తెలియని అనేక ఉద్యమ కోణాలు, ఆయన పడిన శ్రమ ఈ చిత్రం ద్వారా భావితరాలకు తెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గద్దర్ డాక్యుమెంటరీ నిర్మాణానికి, అలాగే భవిష్యత్ లో ఆయనపై సినిమా తీయాలని తన కుమార్తె వెన్నెల చేస్తున్న ప్రయత్నాలకు సంబంధించి ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి




సహాయ సహకారాలు కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు.గద్దర్ ఆశయాలను, ఆయన అందించిన పోరాట స్ఫూర్తిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందంటూ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# 22ఎకు సంబంధించి 24గంటల్లో 34 రిజిస్ట్రేషన్లు చేశాం

- తప్పును ఒప్పుకొని సరిదిద్దుతున్నాం
- ధరణి తో చేసిన తప్పులకు సమాధానం చెప్పే ధైర్యం హరీష్‌రావుకు ఉందా?
- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- సామాన్య ప్రజల హక్కులు, ఆస్తులకు పూర్తి రక్షణ కల్పించే బాధ్యత మాది
- 15 రోజుల పాటు రోజువారీగా దరఖాస్తుల పరిశీలన
- ఏలేటి ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలి
- మీడియాతో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

ఇది పేదల ప్రభుత్వం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆధ్వర్యంలో పేదల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ పేదవాడికి అన్యాయం చేయదని . పేదవాడి న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళం కూడా ఈ ప్రభుత్వం తీసుకోదని వారి హక్కులు, ఆస్తులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయం లో మీడియా ప్రతినిధులతో మంత్రిగారు మాట్లాడారు. 22ఏ నిషేధిత జాబితా వల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరోమారు స్పష్టం చేస్తూ సమస్య పరిష్కార ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని 24 గంటల్లోనే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 30, రంగారెడ్డి జిల్లాలో 4 మొత్తం 34 రిజిస్ట్రేషన్లు జరిగాయని మంత్రి గారు వివరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 22ఏ నిషేధిత భూముల వివరాలను ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేసే క్రమంలో క్షేత్రస్థాయిలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సరిదిద్దుతోందని తెలిపారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వంగా పొరపాటును పారదర్శకంగా అంగీకరించి . అదే సమయంలో జరిగిన తప్పును సరిదిద్దే బాధ్యతను కూడా తీసుకున్నామని ప్రజలను ఇబ్బందుల్లో వదిలేసే ప్రభుత్వం తమది కాదని స్పష్టం చేశారు. వివిధ జీవోలు, మెమోల ద్వారా గత ప్రభుత్వాల కాలంలో క్రమబద్ధీకరించబడిన ప్రైవేట్ భూములు, హైకోర్టు మరియు జీహెచ్ఎంసీ/హెచ్ఎండీఏ అనుమతులు పొందిన స్థలాలు ఆన్‌లైన్ అప్‌లోడింగ్‌లో సాంకేతిక లోపం కారణంగా 22ఏ జాబితాలోకి వచ్చాయని మంత్రి వివరించారు.ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే గుర్తించిందని, బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పునరుద్ధరించామని తెలిపారు. 22ఏ సమస్యల త్వరిత పరిష్కారం కోసం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ, ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, రాబోయే 15 రోజుల పాటు ఈ కమిటీ రోజువారీగా దరఖాస్తులను పరిశీలించి . జెన్యూన్ ప్రైవేట్ ఆస్తులన్నింటినీ తక్షణమే క్లియర్ చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కావాలనే 22ఏలో భూములు పెట్టి, వాటిని తొలగించడానికి డబ్బులు వసూలు చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలపై మంత్రి పొంగులేటి ఘాటుగా స్పందించారు. "విమర్శలు చేయడం చాలా సులువు.. కానీ బాధ్యత తీసుకోవడం అంత సులువు కాదు. 22ఏ విషయంలో పొరపాటు జరిగిందని మేము బహిరంగంగా అంగీకరించాం.. ఆ పొరపాటును సరిదిద్దే బాధ్యతను కూడా తీసుకున్నాం. వారు పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ధరణి పేరుతో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులకు, జరిగిన తప్పులకు ఏనాడైనా బాధ్యత తీసుకున్నారా? కనీసం క్షమాపణ చెప్పారా?" అని ప్రశ్నించారు. ఇప్పుడు పేదవాడి సమస్యను రాజకీయంగా వాడుకోవడం మానేయండి. ఇది పేదల ప్రభుత్వం.. పేదల ఆశీస్సులతో వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం. పేదవాడి న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళం కూడా అన్యాయం జరగనివ్వం. మేం తప్పును ఒప్పుకుని దిద్దుతున్నాం.. మీరు చేసిన తప్పులను ఒప్పుకునే ధైర్యం మీకుందా?" అని ప్రశ్నించారు. అబద్ధాలు, ఆరోపణలు, రాజకీయ ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరని అన్నారు. తప్పు జరిగితే దాన్ని అధికారుల మీదకు నెట్టేసి చేతులు దులుపుకోవడం తమ ప్రభుత్వ విధానం కాదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పొరపాటును అంగీకరించామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న హరీశ్ రావుకు ఇప్పటికీ 30 శాతం కమిషన్లు ఎందుకు గుర్తుకొస్తున్నాయో ప్రజలకు తెలుసు. వాళ్లు ఏ పద్ధతిలో పాలన సాగించారో ప్రజలు మరిచి పోలేదు. ఇప్పుడు పేదల సమస్యను పరిష్కరిస్తున్న ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం చాలా సులభం. కానీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశారో కూడా సమాధానం చెప్పాలని మంత్రి అన్నారు. కాళేశ్వరం విషయంలో జరిగిన పరిణామాలకు హరీశ్ రావు ఏనాడైనా బాధ్యత తీసుకున్నారా? ఇప్పుడు నేను మాత్రం నా శాఖలో పొరపాటు జరిగిందని చెప్పి, దానికి పరిష్కారం చూపేందుకు బాధ్యత తీసుకుంటున్నాను. ఇదే తేడా అని మంత్రి స్పష్టం చేశారు.

**ఆరోపణలకు ఆధారాలు చూపాలి**

బిజెఎల్‌పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై మంత్రి పొంగులేటి స్పందిస్తూ తాటాకు చప్పుళ్లకు నేను భయపడను. నాపై ఏదైనా ఆరోపణ చేస్తే ఆధారాలతో మాట్లాడాలి. ఆధారం ఉంటే ప్రజల ముందు పెట్టాలి. ఫీనిక్స్, రాఘవ తదితర సంస్థలతో వ్యాపార రంగంలో లావాదేవీలు జరగడం సహజం. వాటిని పట్టుకుని రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. నేను రెండు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్నాను. అంచెలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను. ఒక్క రోజులో వేల కోట్లకు ఎదిగిన వ్యక్తిని కాదు. నా వ్యాపార ప్రస్థానం, నా నేపథ్యం గురించి ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఆరోపణలు చేసేవారు ముందుగా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని మంత్రి హితవు పలికారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలి


(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు, జిల్లా అధ్యక్షుల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ శ్రీ కేతావత్ శంకర్ నాయక్ గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ సంస్థాగత బలోపేతం, ఆదివాసీ కాంగ్రెస్ విస్తరణ, రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్లు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు మరియు వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడం, పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడంపై చర్చించారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆదివాసీ, ఎస్టీ, లంబాడీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత ప్రాధాన్యం కల్పిస్తామని తెలిపారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా అందరూ విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, ఆదివాసీ వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

- **ఎస్టీ, లంబాడీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం.**
- **వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.**
- **ఎస్టీలకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు, కమిటీల్లో తగిన ప్రాధాన్యం కల్పిస్తాం.**
- **రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.**
- **పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, పదవులు లభించేలా చూస్తాం.**

# మన ఊరు–మన బడి బిల్లులు విడుదల చేయాలి : తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచంద్రయ్య

**లకిడికపూల్ : ఆగస్టు 18 ( వెలుతురు )**




మన ఊరు–మన బడి పథకం కింద పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట కాంట్రాక్టర్లు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కోసం కాంట్రా క్టర్లకు అప్పగించిన పనులకు సంబంధించిన బిల్లులు గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని రామచంద్రయ్య తెలిపారు. బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్లు అప్పుల ఊబిలో కూరుకుపోయి తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఒత్తిడి కారణంగా కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని తెలిపారు. పెండింగ్ బిల్లుల సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, బిల్లులు విడుదల చేస్తామని హామీలు ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదని రామచంద్రయ్య అన్నారు. సెప్టెంబర్ 17లోపు మన ఊరు–మన బడి పథకం కింద పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులన్నింటినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్ 17న పాఠశాలలకు తాళాలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. మన ఊరు–మన బడి పథకం కింద పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.220 కోట్ల బిల్లులను ఎలాంటి జాప్యం లేకుండా విడుదల చేసి కాంట్రాక్టర్లను ఆదుకోవాలని రామచంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు.

# తొలి బహుజన రాజ్య స్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్

- **మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి, మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్.**



**మునుగోడు వెలుతురు ఆగస్టు 18:**

మొఘల్ సామ్రాజ్య ఆధిపత్యాన్ని, స్థానిక జాగీర్దారులు, జమీందారులు అరాచకాలను గెరిల్లా యుద్ధతంత్రంతో ఎదురించి, గోల్కొండ కోటపై విజయ పతాకాన్ని ఎగురవేసి తొలి బహుజన రాజ్య స్థాపకుడుగా సర్దార్ సర్వార్ పాపన్న గౌడ్ నిలిచాడని మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి, మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి కార్యక్రమాన్ని మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడారు. సమాజంలో అణచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఏకం చేసి ఆయన ఒక శక్తివంతమైన సైన్యాన్ని నిర్మించారన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు సమకాలికుడైన పాపన్నను, తెలంగాణ ప్రాంతంలో మొఘల్ అణచివేతపై తిరుగుబాటు చేసినందుకు ఆయనను తెలంగాణ శివాజీగా కొనియాడుతారన్నారు. అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. పాపన్నగౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని బహుజనుల అభ్యున్నతికి, సమాజంలో సమానత్వం కోసం కృషి చేయడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు పాలకూరి నరసింహ గౌడ్, సురిగి చలపతి గౌడ్, పాలకూరి యాదయ్య గౌడ్, నకరికంటి యాదయ్య గౌడ్, అనంత స్వామి గౌడ్, మాధగోని రాజేష్ గౌడ్, అయితగోని లాల్ బహదూర్ గౌడ్, బొడ్డు నాగరాజ్ గౌడ్, మాధగోని నరేందర్ గౌడ్, పోలగోని ప్రకాష్ గౌడ్, ఈదులకంటి కైలాస్ గౌడ్, గోపగోని పాపయ్యగౌడ్, ఐతగోని విజయ్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, సురిగి నరసింహ గౌడ్, కాటం వెంకన్న గౌడ్, అనంత శ్రీను గౌడ్, జాజుల లక్ష్మయ్య గౌడ్, మాధగోని గణేష్ గౌడ్, మునుకుంట్ల గోపాల్ గౌడ్, శ్రీశైలం గౌడ్, సైదులు గౌడ్, వెంకన్న గౌడ్, పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సుకు గవర్నర్ కు ఆహ్వానం

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు, 18:**



హైదరాబాదులో రెండు రోజులు పాటు జరిగే ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభిస్తారు. మంగళవారం నాడు లోక భవన్లో గవర్నర్ శివప్రతాప్ శుక్ల గారిని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసింది. జాతీయ స్థాయిలో జరిగే ఈ కాంక్లేవ్ ప్రారంభ ఆహ్వాన విందుకు హాజరవుతానని గవర్నర్ తన అంగీకారం తెలిపారు. జాతీయస్థాయిలో మీడియా పోకడలు ఎదుర్కొంటున్న సవాళ్లు, జర్నలిస్టుల పనితీరుపై గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సందేశం ఇస్తారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏ. రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, కార్యవర్గ సభ్యులు ఎన్ .శ్రీనివాస్ రెడ్డి తదితరులు గవర్నర్ గారిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఇదే సందర్భంగా గవర్నర్కు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీని పాలక మండలి అందజేసింది. గవర్నర్కు పూల మొక్కను అందజేసి సత్కరించారు. ఈనెల 21 తేదీన తాజ్ కృష్ణ హోటల్లో జరిగే ఈ సదస్సు ప్రారంభ ఆహ్వాన విందు కార్యక్రమానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. దేశం నలుమూలల నుంచి సీనియర్ జర్నలిస్టులు ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రెండు రోజుల సదస్సుకు హాజరవుతారు.

# ఏజెన్సీ ప్రాంతాలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క



ఏజెన్సీ ప్రాంతాలను దేశానికే ఆదర్శంగా నిలిచే గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు నాయకత్వం వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డీలో కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన మహిళా సర్పంచులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా PESA చట్టం, గ్రామసభల ప్రాధాన్యత, సర్పంచుల విధులు, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి తదితర అంశాలపై సర్పంచులకు అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సాధారణ గ్రామపంచాయతీలకు, షెడ్యూల్డ్ ఏరియా గ్రామపంచాయతీలకు చాలా తేడా ఉంటుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులు, అక్కడి ప్రజల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని పాలన సాగించాల్సిన అవసరం ఉందన్నారు. PESA చట్టం ద్వారా ఏజెన్సీ ప్రాంతాల గ్రామసభలకు ప్రత్యేక అధికారాలు కల్పించారని, వాటిని సర్పంచులు పూర్తిగా అర్థం చేసుకొని ప్రజల ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలని సూచించారు.అడవులను, ప్రకృతిని తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న ఆదివాసీలకు వారి హక్కులపై పూర్తి అవగాహన ఉండాలని మంత్రి అన్నారు. గ్రామసభ నిర్ణయాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, గ్రామానికి సంబంధించిన అభివృద్ధి, వనరుల వినియోగం వంటి అంశాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని చెప్పారు. PESA చట్టం ఇచ్చిన అధికారాలను తెలుసుకోవడం మాత్రమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం కూడా ముఖ్యమని స్పష్టం చేశారు."మీరు కేవలం సర్పంచులుగా కాకుండా.. మీ గ్రామాల మార్గదర్శకులుగా నిలవాలి. ఐదేళ్ల పదవీకాలాన్ని ప్రజల జీవితాల్లో శాశ్వతమైన మార్పు తీసుకువచ్చే అవకాశంగా భావించాలి. ఈ మూడు రోజుల శిక్షణలో నేర్చుకున్న విషయాలను గ్రామాలకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలి" అని సీతక్క అన్నారు.ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. గ్రామాల్లో సొంత ఆదాయ వనరులను పెంచుకోవాలని, ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను కూడా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రోడ్లు, భవనాలు నిర్మించడం మాత్రమే అభివృద్ధి కాదని.. ప్రజలకు ఆదాయం పెరగడం, ఉపాధి అవకాశాలు పెరగడం, పిల్లలు చదువుకోవడం, ఆరోగ్యం మెరుగుపడటం, మహిళలు ఆర్థికంగా ఎదగడం కూడా అభివృద్ధిలో భాగమేనన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజల ఆదాయం పెంచేందుకు ఉపాధి హామీ కార్యక్రమాలను అనుసంధానం చేసుకోవాలని మంత్రి సూచించారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను గుర్తించి ప్రజలకు కల్పించాలని అధికారులను ఆదేశించారు.గ్రామసభలను కేవలం అధికారిక కార్యక్రమాలుగా కాకుండా సామాజిక మార్పునకు వేదికలుగా ఉపయోగించుకోవాలని సీతక్క అన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టడం, మహిళలపై వేధింపులు లేకుండా చూడటం, పిల్లల విద్యను ప్రోత్సహించడం, పోషకాహారం, ఆరోగ్యం వంటి అంశాలపై గ్రామసభల్లో చర్చించి ప్రజలతో సామూహిక నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు."ఒక గ్రామసభలోనే మన గ్రామంలో ఇకపై ఒక్క బాల్య వివాహం కూడా జరగకూడదని తీర్మానం చేసుకోవచ్చు. మహిళలకు ఎలాంటి వేధింపులు ఉండకూడదని నిర్ణయించుకోవచ్చు. ఇలాంటి సామాజిక మార్పులకు గ్రామసభలను ఉపయోగించుకోవాలి" అని మంత్రి తెలిపారు.ఆదివాసీ ప్రాంతాల్లో సంప్రదాయ ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సీతక్క కోరారు. ఇప్పపువ్వు లడ్డూ, మిల్లెట్స్ బిస్కెట్లు వంటి స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా సంప్రదాయ ఆహారంతో పాటు మహిళలకు, స్థానిక కుటుంబాలకు ఆదాయ మార్గాలు కల్పించవచ్చని చెప్పారు. ఆరోగ్యం ప్రకృతితో ముడిపడి ఉండేలా సంప్రదాయ ఆహార విధానాలను ప్రోత్సహించాలని సూచించారు.రాజకీయాలకు అతీతంగా పాలన సాగించాలని, పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సర్పంచులకు మంత్రి సూచించారు. ప్రజల కష్టాలను గుర్తించి, అత్యవసర పరిస్థితుల్లో వారికి అండగా నిలవాలని అన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండటం సర్పంచుల విజయానికి ముఖ్యమైన అంశమని చెప్పారు.ఏజెన్సీ ప్రాంతాల మహిళా సర్పంచులు తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని మంత్రి ఆకాంక్షించారు. మంచి పనితీరుతో గ్రామాలను అభివృద్ధి చేస్తే రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు, పురస్కారాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ మూడు రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రతి సర్పంచు తన గ్రామానికి ఏం చేయాలనే దానిపై ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి సూచించారు. నేర్చుకోవడం, గతంలో చేసిన పనులను సమీక్షించుకోవడం, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడం ఈ శిక్షణ లక్ష్యంగా ఉండాలని చెప్పారు.ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు. "మీరు లీడ్ తీసుకోండి.. మీ గ్రామాలను ముందుకు తీసుకెళ్లండి.. ప్రభుత్వం మీ వెంటే ఉంటుంది" అని సర్పంచులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి. డీ.జీ. శాంతికుమారి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, శిక్షణ కార్యక్రమ కోఆర్డినేటర్ సీతారాములు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి సీతక్కను శాంతికుమారి సన్మానించారు. మంత్రి సీతక్క తో మహిళా సర్పంచుల గ్రూప్ ఫోటో దిగారు. ఇలాంటి కార్యక్రమాలు సర్పంచు లందరికి నిర్వహించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.

# కరీంనగర్ లో గణేష్ మండపాలన్నింటికి ఉచిత కరెంట్

- కరెంట్ ఛార్జీలన్నీ కరీంనగర్ కార్పొరేషన్ చెల్లించాలని నిర్ణయం
- దాదాపు 2 వేల గణేష్ మండపాలకు ఉచిత కరెంట్ సరఫరా చేయాలనే లక్ష్యం
- గత మూడేళ్లుగా గణేష్ మండపాల కరెంట్ బిల్లులన్నీ చెల్లించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- ట్రాఫిక్ కు, ప్రజలకు ఇబ్బంది లేకుండా గణేశ్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని కేంద్ర మంత్రి సూచన
- ఉత్సాహంగా భక్తియుత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి
- అభివృద్ధి, ఉత్సవాల్లో కరీంనగర్ కార్పొరేషన్ ను మోడల్ గా తీర్చిదిద్దు తానని వెల్లడి
- 16వ డివిజన్ లోని లక్ష్మీపూర్, మల్కాపూర్ లోనూ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 18:**

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాలన్నింటికీ ఉచితంగా కరెంట్ ను అందించాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. అందుకు అయ్యే కరెంట్ బిల్లులన్నీ కరీంనగర్ కార్పొరేషన్ చెల్లిస్తుందని ప్రకటించారు. భక్తి యుత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఏటా దాదాపు 2 వేల గణేశ్ మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. గత మూడేళ్లుగా ఈ మండపాలకు వినియోగిస్తున్న కరెంట్ ఛార్జీలను మొత్తం బండి సంజయ్ కుమార్ తన సొంత డబ్బులు వెచ్చించి చెల్లిస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించిన నేపథ్యంలో ...గణేశ్ మండపాల కరెంట్ బిల్లులన్నీ కార్పొరేషన్ చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం విశేషం. కరీంనగర్ పర్యటనలో భాగంగా ఈరోజు 21వ డివిజన్ విద్యానగర్ లోని శ్రీరాంనగర్ కాలనీలో కోటి



రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ...తనను గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ.22 వేల కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అందులో 5 వేల కోట్లతో జాతీయ రహదారులను నిర్మించినట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి రూ.5 లక్షల చొప్పు నిధులు ఇచ్చానని, రాబోయే రోజుల్లో పెద్ద మొత్తంలో నిధులిచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తానని చెప్పారు. మరోవైపు తనను నమ్మి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను బీజేపీకి అప్పగించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు 100 రోజుల్లోనే రూ.840 కోట్ల యూసీఎఫ్ నిధులను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే స్మార్ట్ సిటీ పేరుతో రూ.940 కోట్ల నిధులు తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేసినట్లు వివరించారు. వరంగల్ కు సైతం స్మార్ట్ సిటీ నిధులొచ్చినప్పటికీ... అక్కడ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తనపై నమ్మకం ఉంచిన కరీంనగర్ ను అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణలో తెలుగు రాష్ట్రాల్లోనే అగ్ర భాగాన ఉంచేందుకు శాయాశక్తుల క్రుషి చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రస్తుతం అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా కార్పొరేట



ర్లంతా కలిసికట్లుగా ఉంటూ కరీంనగర్ ను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం 16వ డివిజన్ లక్ష్మీపూర్, మల్కాపూర్ కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.



## 22 ఏ భూముల అంశంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి సమీక్ష

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

22–ఏ నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ల అంశంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. ఆస్తులు కలిగిన వారు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఎటువంటి ఆటంకాలు ఉండకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని చెప్పారు.

**ముఖ్యాంశాలు..**

- రిజిస్ట్రేషన్ల కోసం ఆన్‌లైన్‌లో స్లాట్ తీసుకొన్న వారి ఆస్తులు 22-ఏ జాబితాలో ఉంటే, రెవెన్యూ అధికారులు 2 రోజుల్లో పరిశీలించి అది ప్రైవేటు భూమి అయితే రిజిస్ట్రేషన్ వెంటనే చేస్తారు.
- జిల్లా కలెక్టర్లు 22-ఏ జాబితా భూములను క్షుణ్ణంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి సరైన జాబితాను రూపొందిస్తారు. అందులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని ఆదేశించాను. ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించాను.
- ప్రజలు తమ భూ హక్కుల విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రైవేటు భూములకు సంబంధించి ఒక్క అంగుళానికి కూడా ఇబ్బంది



రానివ్వం.


- 22-ఏ భూముల విషయంలో దళారులు, మధ్యవర్తులను ఆశ్రయించవద్దు. ఎటువంటి పుకార్లు, కట్టు కథలను విశ్వసించవద్దు.

## అశ్రద్ధ వద్దు నివారణ ముద్దు

- జ్వరం మాత్రమే అనుకుంటే పొరపాటే?
- గాలిలో ప్రాణాలు పోతున్నాయి.
- డాక్టర్ తోట నరసింహ చారి

**మునుగోడు వెలుతురు ఆగస్టు 18:**

ముఖ్యంగా వానాకాలంలో దోమలకాటుకు దూరంగా ఉండాలి. చేతులు కాళ్ళు కప్పే దుస్తులు ధరించాలి. అతి శుభ్రమైన నీటినే త్రాగాలి. వీలైనంత వరకు వరదనీటిలో, బురద నీటి లో తిరుగకూడదు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. తాజాగా వండిన ఆహారం తీసుకోవాలి.ముఖ్యంగా జ్వరం వచ్చిందని సొంతంగా మందులు వేసుకుంటూ రోజులు గడపకూడదు పూర్తి ఉపశమనం ఉందనుకుంటే పర్వాలేదు లేదంటే లక్షణాలు తగ్గతున్నాయా? నీరసం మొదలైందా..? లేక కొత్త లక్షణాలు మొదలవుతున్నాయా అన్నది గమనించాలి.ఏమైన మెదడుకు సంబంధించిన హెచ్చరికలు పంకీటాలు అనిపిస్తే కనిపిస్తే ఆలస్యం



చేయకుండా నిపుణుల, వైద వ్యసాయ ం తీసుకోవాలి. ఎ ందుక ంటే వానాకాలంలో వచ్చే ప్రతి జ్వరం ప్రమా దకరం కాకపోవచ్చు కానీ ప్రమా దకరమైన దిశాన్ని ముందుగావ్ గుర్తించడం మాత్రం చాలా ముఖ్యం.

**గమనిక:- ఈ లక్షణాలను మాత్రము నిర్లక్ష్యం చేయెద్దు. తవమైన**

జ్వరంతో పాటు తీవ్రమై న తలనొప్పి, కడుపులో ఏదో బాధ, వికారం ఆకలి లేకపోవడం, ప్రవర్తనలో మార్పు లేసినా లేదనంతా నిద్రమత్తు మెద, వళ్ళా నొప్పులు, ఫిట్స్, మాట్లాడడం, నడవడంలో ఇబ్బంది స్పృహ కోల్పోవడం, చూపులో అకస్మాత్తుగా మార్పు కనిపిస్తే వెంటనే . వైద్యున్ని సంప్రదించాలి మెదడు లేదా నాడీ వ్యవస్థపై ఇన్ఫెక్షన్ ప్రజాశం వైరస్, అని గ్రహించాల తస్మాత్ జాగ్రత్త జాగత్త.

## ట్యాంక్ బండ్ పైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

మహారాష్ట్రలో శివాజీ విగ్రహానికి ఎలాంటి ప్రాధాన్యత ఇస్తారో, తెలంగాణలో బహుజనులు కూడా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి అంతే ప్రాధాన్యత ఇస్తారు.బ్రిటిష్ లైబ్రరీలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విశేషాలు ఉన్నాయి. అక్కడి నుంచే మనం ఆయన చరిత్రను తెలుసుకున్నాం. బహుజనుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు కాబట్టే ఆయనకు ఆ కీర్తి, గౌరవం దక్కింది. వందల ఏళ్లు గడిచినా ఆయనను తలుచుకుంటున్నామంటే ఆయన పోరాటం ఎంత అద్భుతమైనదో అర్థం చేసుకోవచ్చు.ఈ అద్భుతమైన విగ్రహాన్ని కాపాడుకునే బాధ్యత గౌడ సోదరులదే. నిత్యం స్ఫూర్తిని నింపేలా జాగ్రత్తగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. విగ్రహం దగ్గర మంచి వెలుగుల ఏర్పాట్లతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇస్తున్నాను.తెలంగాణ అమరవీరుల స్థూపం స్థాయిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ప్రాధాన్యత ఉంటుంది.పండుగ సాయన్న పోరాటం, పౌరుషం పాలమూరు జిల్లాలో అందరికీ తెలుసు. అక్టోబర్ 22న పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది.ఈ ప్రభుత్వం నాది కాదు. సామాజిక న్యాయం, సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం. ఈ ప్రభుత్వం అందరిది. బాలా గౌడ్, మల్లికార్జున్ గౌడ్ లాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఎదిగారు. మహేష్ గౌడ్ గాంధీభవన్‌లో కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు నేను, భట్టి విక్రమార్క రాష్ట్రం అంతా పాదయాత్ర చేశాం. పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ముఖ్యమంత్రిగా నేను మళ్లీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తాం. మళ్లీ అధికారాన్ని తీసుకువస్తాం. గౌడన్నలు నూటికి నూరు శాతం సహకరించాలి.గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. అర్హులైన నేత, గీత కార్మికులు ఎంతమంది ఉన్నా అందరికీ పింఛన్లు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాను.ప్రభుత్వ పొలాల్లో ఈత, తాటి చెట్లు నాటేలా చూస్తాం. కాలువ గట్లపైన కూడా ఈత, తాటి చెట్లు నాటాలి. నల్గొండ జిల్లాలో గౌడలు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.పదేళ్లు పరిపాలించిన వాళ్లు తమ దగ్గర ఉన్న అక్రమ సంపాదనతో మీడియా, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నారు.బర్రెలు, గొర్రెలు పెంచుకోండి, చెప్పులు కుట్టుకోండి, చేపలు పట్టుకోండి అని గత ప్రభుత్వం చెప్పింది. మనం బర్రెలు, గొర్రెలు పెంచుకుంటుంటే వాళ్ల పిల్లలు రాజ్యాలు ఏలుతారని ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెప్పారు.తరతరాలుగా



అందివచ్చిన కులవృత్తి ఇది. దీనితోనే పిల్లలను చదివించుకున్నారు. ఆ వర్గాల పిల్లలు చదివి వైద్యులు, న్యాయవాదులు, ఐఏఎస్‌లుగా మారి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆనాడు నేను చెప్పాను.పిల్లల తలరాతలను మనం మార్చవచ్చు. ఈనాడు చైతన్యం వచ్చింది. చదువుకోవడం వల్ల మధు యాష్కీ గౌడ్ అమెరికా వెళ్లారు. రాజకీయాల్లోకి వచ్చి ఎంపీ అయ్యారు. కులవృత్తిని కొనసాగించండి, గౌరవించండి. కానీ పిల్లలను మాత్రం చదివించండి. విద్యార్థుల కోసం ఎన్ని కోట్లైనా కేటాయిస్తాం. నాణ్యమైన విద్యతో పాటు భోజనం కూడా ఇస్తాం.గతంలో సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం పెట్టలేదు. మా ప్రభుత్వ పాఠశాలల్లో సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాం. నాణ్యమైన అల్పాహారం అందిస్తున్నాం. పాలు, రాగిజావ పిల్లలకు ఇస్తున్నాం.మన పిల్లలు రాజ్యాలు ఏలాలంటే చదువు ఒక్కటే పరిష్కారం. కష్టమైనా, నష్టమైనా పిల్లలను బడికి పంపించాలి. వాళ్లను చదివించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది.ఏటీసీల్లో చేరేవాళ్లకు నెలకు రెండు వేల రూపాయల ఉపకార వేతనం ఇస్తున్నాం. గౌడ సోదరులకు యాభై వేల కాటమయ్య కిట్లను పంపిణీ చేశాం. ప్రమాదవశాత్తు గౌడ సోదరులు చనిపోతే ఐదు లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తున్నాం.ఈ ప్రభుత్వం మనది అని చెప్పండి. రెండోసారి 117 సీట్లు గెలుస్తున్నాం.కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఆయన కొడుకు కేటీఆర్‌ను కార్యనిర్వాహక అధ్యక్షుడిని చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే మహేష్ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని చేశాం. కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే హరీష్ రావు, కేటీఆర్ ముఖ్యమంత్రులయ్యారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే పొన్నం, వాకిటి, సీతక్క, కొండా సురేఖ మంత్రులయ్యారు.కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే సంతోష్ రావును రాజ్యసభకు పంపారు. నేను ముఖ్యమంత్రి అయితే అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు పంపాను. వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభకు పంపాను.కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఓడిపోయిన వినోద్ రావును సంఘం ఛైర్మన్ చేశారు.

**నేను కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేశాను.**

కేసీఆర్ సీఎం అయితే తన బిడ్డను ఎంపీ, ఎమ్మెల్సీ చేశాడు..నేను వీరనారి చాకలి ఐలమ్మ మనుమరాలిని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా, శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాను.కేసీఆర్‌ది కుటుంబ న్యాయం, నాది సామాజిక న్యాయం. కేసీఆర్‌ది దొరల న్యాయం, మాది సామాజిక న్యాయం.చెట్టుకు, పుట్టకు, రాయి, రప్పకు మొక్కుతున్నారు కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని. వందల ఎకరాల్లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు.మేం గ్రామ గ్రామాన ఏడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం. కేసీఆర్ పదేళ్లలో కడితే ఇరవై లక్షల ఇళ్లు నిర్మాణం అయ్యేవి. కానీ ఆయనకు పేదోడి ఇంటిపై ఆలోచన లేదు.

దిశ సరిగా లేకపోతే దశ సరిగా ఉండదు. ఈ ప్రభుత్వం మీది. ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలి.ప్రగతి భవన్, సచివాలయానికి ఎవరినీ రానివ్వలేదు. అందెశ్రీ పాటకు విముక్తి కల్పించాం. గద్దర్ పేరును శాశ్వతంగా నిలిపాం.బీసీ కులగణన చేశాం. ఎస్సీ వర్గీకరణ చేశాం. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నాం.ఎనిమిది లక్షల పదకొండు వేల కోట్ల అప్పు మాకు ముప్పుగా మారింది. ఏడాదికి డెబ్బై ఐదు వేల కోట్ల వడ్డీని కేసీఆర్ అప్పులకు కడుతున్నాం.ముప్పై ఆరు వేల కోట్ల రూపాయల రైతు భరోసా ఇచ్చాం. తొంభై ఐదు వేల కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోలు చేశాం. అరవై వేల కోట్ల బ్యాంకు అనుసంధాన రుణాలను మహిళా సంఘాలకు ఇచ్చాం. యంగ్ ఇండియా సమగ్ర పాఠశాలలను ప్రతి నియోజకవర్గంలో రెండు వందల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ ఇండియా క్రీడా విశ్వవిద్యాలయం, క్రీడా అకాడమీని ప్రారంభించుకున్నాం.మేం చేసినవన్నీ చెబితే వాళ్లు ఇంట్లో నుంచి బయటకు రారు. చెబుతున్న అబద్ధాలను నమ్మడం లేదని కర్ణాటక, తమిళనాడుకు వెళ్లి అఘోరా రావు చేతబడి పూజలు చేయించి వచ్చాడు.కరువు రావాలని, రైతులు నష్టపోవాలని చేతబడి పూజలు చేస్తున్నారు. అధికారం కోసం ఇంతకు దిగజారుతారా?



**చేతబడి చేసేవాళ్లను చెట్లకు కట్టేసి కొట్టాలి.**

ఏది ఉన్నా మాట్లాడుకుని ముందుకు వెళ్దాం. ఈ ప్రభుత్వం మనది. తెలంగాణ మట్టి బానిసత్వాన్ని భరించదు సర్వాయి పాపన్న స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వ పాలన పేద, బలహీన వర్గాలు 'దేహీ' అనకుండా ఆత్మగౌరవంతో బతికేలా సంక్షేమం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి సచివాలయం ఎదుట సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతెలంగాణ మట్టి బానిసత్వాన్ని భరించదని, అణచివేతను అసలే సహించదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 17వ శతాబ్దంలోనే అణచివేతపై తిరుగుబాటు చేసి, బహుజనులను ఏకం చేసి గోల్కొండ కోటను సాధించిన వీర యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన బాటలోనే నేటి ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో ని సచివాలయం ఎదుట, ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం ప్రాంగణంలో నిర్వహించిన పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.సామాన్యులు సైతం కలలు కనే ఉన్నత స్థానాలకు ఎదగొచ్చని నాడే సర్వాయి పాపన్న నిరూపించారని భట్టి విక్రమార్క కొనియాడారు. 'కొడితే గోల్కొండ కోటనే కొట్టాలి' అనే లక్ష్యంతో చిన్న చిన్న కోటలను గెలుచుకుంటూ ముందుకు సాగిన గొప్ప ధీరుడని, ఆయన ఆత్మగౌరవ పోరాటం మనందరికీ నిత్య స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ మూల సిద్ధాంతాలకు అనుగుణంగా బహుజనులు, దళితులు, ఆదివాసీలు, బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని, ఇటీవలే నెక్లెస్ రోడ్‌లో సావిత్రీబాయి పూలే, జ్యోతిరావు పూలే విగ్రహాలను కూడా ఆవిష్కరించుకున్నామని గుర్తుచేశారు.ఈ రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలు ఎవరి దగ్గరా 'దేహీ' అని అడగకుండా, స్వశక్తితో తల ఎత్తుకొని బతికేలా ఆర్థికంగా నిలబెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సీఎం తెలిపారు. అందులో భాగంగానే ఒక్కో ఇంటికి రూ.5 లక్షల సాయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, కోటి 6 లక్షల కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేపడుతున్నట్లు వివరించారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను నేరుగా వారి ఖాతాల్లోకే జమ చేస్తున్నామని, కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ధీమానిచ్చేలా రూ.5 లక్షల పరిహారంతో 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని తీసుకొస్తున్నామని చెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, పూలే, సర్వాయి పాపన్న వంటి మహనీయుల ఆలోచనల మేరకు నిర్ణయాలు తీసుకుంటున్నామని, బహుజనుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకుంటూ అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ట్యాంక్ బండ్ పైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వర రావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు ,సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వి హనుమంత రావు ,ఎంపీ లు వేం నరేందర్ రెడ్డి,అనిల్ కుమార్ యాదవ్,విప్ బీర్ల ఐలయ్య ,బల్మూర్ వెంకట్, ఎంఎల్ఏలు నవీన్ యాదవ్,శ్రీ గణేష్,ప్రకాష్ గౌడ్,మందుల సామెల్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి,,బీసీ సంఘాల నాయకులు.

# బహుజన రాజ్య స్థాపన కోసం పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న..

- జనతానగర్‌లో ఘనంగా జయంతి వేడుకలు.. నివాళులర్పించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్..

**కూకట్ పల్లి ఆగస్టు 18 వెలుతురు:**
బహుజనుల హక్కులు, సంక్షేమం కోసం కత్తి పట్టి పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు మూసాపేటలోని జనతా నగర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాచమల్ల శేఖర్ గౌడ్, బీ–బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి పార్టీ ఇన్‌చార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి బండి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్య స్థాపన లక్ష్యంతో సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం నాడు పాపన్న చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బహుజన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సముచిత స్థానం, గౌరవం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని బహుజనుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలు



పునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ–బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, డివిజన్ అధ్యక్షులు తూము సంతోష్, కలికోట శంకర్, సీనియర్ నాయకులు సునీల్, నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకుడు సలీం, సీనియర్ నాయకులు చున్నుపాషా, కేబుల్ శ్రీను, మధు, సప్పిడి భాస్కర్, సచిన్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# పి ఆర్ సి నీ వెంటనే ప్రకటించాలి

- సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ని అమలు చేయాలి
- ఆరు డిఎ లను ఒకేసారి విడుదల చెయ్యాలి
- తపస్ రాష్ట్ర బాధ్యులు కాయల శ్రీనివాస్ రెడ్డి మరియు తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ

**యాచారం వెలుతురు ఆగస్టు18:**
యాచారం మండలం తపస్ యాచారం మండల శాఖ ఆధ్వర్యంలో తపస్ సభ్యత్వ. అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న తపస్ రాష్ట్ర బాధ్యులు కాయల శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశలు మాట్లాడుతూ విద్యా రంగ ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తపస్ ఆగస్టు1న చేసే రాష్ట్రమ హాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో రాష్ట్రటీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం కదిలివచ్చి మన ప్రధాన సమ స్యల పరిష్కారం కోసం నిరసన తెలపడం జరి గింది ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి పిఆర్సి ప్రకటన చేయాలని పెండింగ్ బిల్లుల మంజూరు పెండింగ్ డిఎల విడుదల.సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ని అమలు చేయాలని ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు మరియు కేజీబీవీ టీచర్ల సమస్యలపరిష్కారం 20 10 కిముందు నియామకం అయిన టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని మోడల్ స్కూల్ టీచర్లు , గురుకుల పాఠశాలల్లో టీచర్ల సమస్యలు పరిష్కరించాలని , 2008 డిఎస్ సి టీచర్ల సమస్యల పరిష్కారం చేయాలని అన్నారుఈకార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సూదిని విజేందర్ రెడ్డి , వస్పరి మల్లేష్ మండల కోశాధికారి శ్రీరామ్ రెడ్డి ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి మండల కార్యదర్శి కావలి రాజు పాల్గొన్నారు.



# సముద్ర చట్టం, ప్రపంచ పాలనపై అంతర్జాతీయ సదస్సు

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 18 :**
సముద్రాలు, జవాబుదారీతనం, ప్రపంచ పాలనపై సమకాలీన అంశాలపై విస్తృత చర్చకు మండల పరిధిలోని దొంతాన్ పల్లిలో గల ఇక్ఫాయి వేదికైంది. ఐఎఫ్‌హెచ్ఈలోని ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ ఆధ్వర్యంలో "ఓషన్స్, అకౌంటబిలిటీ అండ్ గ్లోబల్ గవర్నెన్స్ ఇంటర్‌డిసిప్లినరీ పర్స్‌పెక్టివ్స్ ఆన్ దిలా ఆఫ్ దిసీ" అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు మంగళవారం ఘనంగా ప్రారంభమైంది.ఆగస్టు 18, 19 తేదీల్లో ఐఎఫ్‌హెచ్ఈలో జరుగుతున్న ఈ సదస్సుకు న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, పరిశోధకులు, న్యాయ వాదులు, విద్యార్థులు హాజరవుతున్నారు. సముద్ర చట్టం, అంతర్జాతీయ న్యాయం, సముద్ర పాలన, సంస్థాగత జవాబుదారీతనం, ప్రపంచ సహకారంపై సదస్సులో చర్చలు కొనసాగనున్నాయి.ఐఎఫ్‌హెచ్ఈ ఎఫ్ఎస్‌టీ ఆడిటోరియంలో ప్రొఫెసర్ డి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ డీన్ ప్రొఫెసర్ (డా.) వై. ప్రతాప్ రెడ్డి స్వాగత ప్రసంగం చేశారు. అనంతరం లా స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ (డా.) పి. రవిశేఖరరాజు సదస్సు ప్రాధాన్యతను వివరించారు. ఐఎఫ్‌హెచ్ఈ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ (డా.) ఎ. వినయ్ కుమార్ అధ్యక్షత వహించారు.వాచస్పతేయ్ పార్ట్‌నర్స్, న్యూఢిల్లీ ఫౌండింగ్ అండ్ మేనేజింగ్ పార్ట్‌నర్ ప్రణవ్ రైనా చట్టం, జవాబుదారీతనం, ప్రపంచ పాలన అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ధర్మశాస్త్ర నేషనల్ లా యూనివర్సిటీ, జబల్‌పూర్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ (డా.) మనోజ్ కుమార్ సిన్హా ప్రారంభోపన్యాసం చేశారు. సముద్ర చట్టం, అంతర్జాతీయ



న్యాయశాస్త్రంలో వస్తున్న మార్పులను ఆయన వివరించారు. సదస్సు అకాడమిక్ సమన్వయంలో ఐసీఎఫ్ఏఐ లా స్కూల్‌కు చెందిన సీఎల్ఆర్‌పీఎస్ కోఆర్డినేటర్ డా. సాయన్ దాస్ కీలక పాత్ర పోషిస్తున్నారు. కో–కన్వీనర్ అన్వేషా పాణిగ్రహి వందన సమర్పణతో ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది. రెండు రోజుల సదస్సులో సముద్ర చట్టానికి సంబంధించిన సమకాలీన సవాళ్లు, అంతర్జాతీయ సహకారం, సముద్ర పాలన, జవాబుదారీతనం వంటి అంశాలపై నిపుణుల మధ్య చర్చలు, పరిశోధనా పత్రాల సమర్పణలు, జ్ఞాన మార్పిడి జరగనున్నాయి. అంతరశాస్త్రీయ పరిశోధన, అంతర్జాతీయ అకాడమిక్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంలో ఈ సదస్సు కీలకంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.



# మొగల్ పాలకులను ఎదిరించిన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్

- మాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**కూకట్ పల్లి ఆగస్టు 18 వెలుతురు:**
మూసాపేట జనతానగర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షుడు రాచమల్ల శేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ, సామాజిక నాయకులు పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, కూకట్‌పల్లి బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలను కొనియాడారు. మొగల్ పాలకుల ఆధిపత్యాన్ని ధిక్కరించి ప్రజల హక్కులు, స్వాభిమానం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి, ధైర్యసాహసాలు, సమాజంలోని అణగారిన వర్గాల కోసం చేసిన కృషి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్లు కొడిచెర్ల మహేందర్, బి. బాబురావు, తూము శ్రవణ్ కుమార్, నాయకులు నాగిరెడ్డి, తూము వేణు, కరక పెంటయ్య, జిల్లా గోపాల్, గూడెపు నాగరాజు, సునీల్ యాదవ్, పండుగ రేణుక, ఉమావతి గౌడ్, జ్యోతి గౌడ్, తూము సంతు, శంకర్, కలికోట శంకర్, దాదె కిరణ్, పాండు ముదిరాజ్, నర్సింగ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నల్ల పోచమ్మ తల్లి ఆలయ చైర్మన్ రాచమల్ల బిక్షపతి గౌడ్, రమేష్ గౌడ్, పండు గౌడ్, వెంకటేష్ గౌడ్, స్వామి గౌడ్, గుడికాడి శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి రవి గౌడ్ తదితర గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు. జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించిన గౌడ సంఘం సభ్యులను నాయకులు అభినందించారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి యువతకు చేరువ చేయాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు.



# బోనాల పండుగ విశిష్టతను చాటిన 'కాలాల గలాలు' కార్యక్రమం

- కళాకారులు, పాత్రికేయులు, రాజకీయ నాయకులను సత్కరించడం అభినందనీయం: జిల్లా గణేష్

**కూకట్ పల్లి ఆగస్టు 18 వెలుతురు:**
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారు, ప్రముఖ కళాకారుడు దరువు అంజన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సంబంధించిన బోనాల పండుగను ప్రతిబింబించే ఫొటో జ్ఞాపికను నవతెలంగాణ పత్రికా విలేకరి భాస్కర్‌తో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్‌కు ఆయన స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. బోనాల పండుగ వైభవాన్ని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు దరువు అంజన్న ఆధ్వర్యంలో 'కాలాల గలాలు' కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన కళాకారులు, పాత్రికేయులు, రాజకీయ నాయకులను ఆహ్వానించి ఆటాపాటలతో పాటు సమాజాన్ని చైతన్యపరిచే సందేశాలు, ఉపన్యాసాలు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించడం ద్వారా కళాకారులు, పాత్రికేయులు, సామాజిక సేవకులను



ప్రోత్సహించినట్లవుతుందని జిల్లా గణేష్ అన్నారు. తెలంగాణ సంస్కృతి, కళలను కాపాడుతూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న దరువు అంజన్నతో పాటు కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి మధు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రావెలపల్లి కలాన్ పాఠశాలలో ఘనంగా విద్యా సామగ్రి పంపిణీ

- ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ల ఆర్‌డీఓ కె. పార్థసింహా రెడ్డి

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 18 :**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అందించే ప్రోత్సాహం ఎంతో అభినందనీయమని చేవెళ్ల ఆర్‌డీఓ కె. పార్థసింహా రెడ్డి అన్నారు. మంగళవారం నాడు శంకర్ పల్లి మండలం రావుల పల్లి కలాన్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పల్ రెడ్డి ఫౌండేషన్ మరియు పల్ టెక్ సాఫ్ట్వేర్ సంస్థల సంయుక్త సహకారంతో విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్‌డీఓ పార్థసింహా రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు దాతలు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

**₹1.5 లక్షల విలువైన సామగ్రి పంపిణీ**

పల్ రెడ్డి ఫౌండేషన్ తరపున ప్రతినిధి పల్ రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 153 మంది విద్యార్థులకు సుమారు లక్షన్నర రూపాయల విలువైన స్కూల్



బ్యాగ్‌లు, జామెట్రీ బాక్సులు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని అందజేశారు. పేద విద్యార్థులకు అండగా నిలిచిన పల్ రెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి తహసీల్దార్ సురేందర్, మండల విద్యాధికారి రవీందర్ రావు, గ్రామ సర్పంచ్ సువర్ణ కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ సరిత వెంకట్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయసింహా రెడ్డి పాల్గొన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు సుజాత, చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంతి, మోహన్ రెడ్డి, ఆనందం, రేష్మా బేగం, చంద్రకళ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కూకట్ పల్లి ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి..

- సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భేటీ.. పెండింగ్ పనులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి

**కూకట్ పల్లి ఆగస్టు 18 వెలుతురు:**
రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలతో కూకట్‌పల్లి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను ఆమె కార్యాలయంలో ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన ట్రాఫిక్ సమస్యలు, పెండింగ్‌లో ఉన్న రహదారి, వంతెనల అభివృద్ధి పనులపై కమిషనర్‌తో ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ప్రకాష్‌నగర్ రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. మెట్రో నుంచి మూసాపేట మీదుగా వెళ్లే వైట్‌హౌస్ రోడ్డును అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, మూసాపేట చౌరస్తా నుంచి కైతలాపూర్ బ్రిడ్జి వరకు రహదారి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. కుత్బుల్లాపూర్ నుంచి రైల్వే అండర్‌పాస్ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ పనులకు ఇప్పటికే నిధులు మంజూరైనప్పటికీ పనులు ఆశించిన స్థాయిలో వేగంగా ముందుకు సాగడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఫతేనగర్ బ్రిడ్జి పనులను కూడా సత్వరమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బోయినపల్లి డివిజన్‌కు సంబంధించి బోయినపల్లి ప్రధాన రహదారి నుంచి అస్మత్‌పేటకు వెళ్లే అంబేద్కర్ రోడ్డు విస్తరణ, బాలానగర్ నుంచి వై జంక్షన్ మీదుగా ఎర్రగడ్డ వరకు బ్రిడ్జి నిర్మాణం వంటి కీలక పనులను కూడా వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా మెట్రో నుంచి కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ వరకు బ్రిడ్జి నిర్మాణంతో పాటు, పెండింగ్‌లో ఉన్న అన్ని లింక్ రోడ్లను తెరవాలని సూచించారు. కైతలాపూర్ ఫ్లైఓవర్ దిగిన వెంటనే కేపీహెచ్‌బీ వైపు వచ్చే యూటర్న్ వద్ద వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా ఎమ్మెల్యే ప్రస్తావించారు. అక్కడ ట్రాఫిక్ రద్దీ తగ్గేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేపీహెచ్‌బీ మెట్రో నుంచి లులూ మాల్, నిజాంపేట మెట్రో వరకు స్కైవే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గోపాల్‌నగర్ నుంచి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మీదుగా అంబేద్కర్ కాలనీని కలుపుతూ అల్లాపూర్ శబ్దార్‌నగర్ వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని, ఇందుకు సంబంధించిన పనులను త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు.

**నిధులు మంజూరైనా పనుల్లో జాప్యం తగదు**



కూకట్ పల్లి పరిధిలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని రహదారులు, బ్రిడ్జిలు, లింక్ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నిధులు మంజూరైన పనుల్లోనూ జాప్యం జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తే కూకట్‌పల్లి ప్రజలకు ట్రాఫిక్ సమస్యల నుంచి గణనీయమైన ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలపై మున్సిపల్ కమిషనర్ సృజన సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణ చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అల్లాపూర్ మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు పంచాయతీ సిబ్బంది మృతి

- రూ.50 వేల ఆర్థిక సాయం అందించిన పాలకవర్గం
- మానవత్వం చాటుకున్న సర్పంచ్ బండ లక్ష్మి నరసింహ, ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి మరియు వార్డు సభ్యులు
- సొంత డబ్బులతో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ప్రజాప్రతినిధులు


**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 18 :**
మండల పరిధి ప్రొద్దుటూరు గ్రామపంచాయతీ సిబ్బంది అయినటువంటి నక్క మల్లేశం ఇటీవల అకాల మరణం చెందడం పట్ల గ్రామ పాలకవర్గం తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేసింది. మల్లేశం మరణంతో కోలుకోలేని స్థితిలో ఉన్న అతని కుటుంబానికి అండగా నిలిచేందుకు పొద్దుటూరి సర్పంచ్ బండ లక్ష్మి నరసింహ, ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డితో పాటు వార్డు సభ్యులు అందరూ కలిసి మానవత్వంతో ముందుకొచ్చారు. గ్రామ వికాసానికి ఎంతగానో సహకరించిన సిబ్బంది కుటుంబాన్ని ఆదుకోవాలనే సత్సంకల్పంతో, పాలకవర్గ సభ్యులంతా తమ సొంత డబ్బుల నుండి రూ.50,000 (యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సేకరించారు. ఈ నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి, వారికి ధైర్యాన్ని చెప్పారు. తాము ఎల్లప్పుడూ



కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ లక్ష్మి నరసింహ, ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు ఏనుగు నరేందర్ రెడ్డి, నట్టల అనిత రమేష్, ఉమ్మెంతల శ్వేత వినోద్ కుమార్, కోట ప్రశాంత్, ఎన్కేపల్లి మాధవ్, బేగరి సింహం రాజు, బూర్దుల సునీత శ్రీనివాస్, కోలన్ రమాదేవి, కవేలి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలే బహుజనులకు స్ఫూర్తి.. జయంతి వేడుకల్లో జనసేన నేత ప్రేమకుమార్..

**కూకట్ పల్లి ఆగస్టు 18 వెలుతురు:**
భారతమాత ముద్దుబిడ్డ, తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ టెంపుల్ బస్‌స్టాప్ లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు రాజేష్ గౌడ్, వినోద్ గౌడ్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు ప్రేమ్ కుమార్‌ను శాలువాతో సత్కరించారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, ధైర్యసాహసాలు, బహుజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, పోల బోయిన శ్రీనివాస్‌తో పాటు గౌడ సంఘం నా యకులు, సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**మునుగోడు,ఆగస్ట్ 18 (వెలుతురు):**

మొఘల్ సామ్రాజ్య ఆధిపత్యాన్ని, జాగీర్దారులు, జమీందారుల అరాచకాలను ఎదిరించి బడుగు,బలహీన వర్గాలను ఏకం చేసి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి, మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ గెరిల్లా యుద్ధతంత్రంతో మొఘల్ పాలనతో పాటు స్థానిక పాలకుల దౌర్జన్యాలను ఎదుర్కొని గోల్కొండ కోటపై విజయపతాకం ఎగురవేశారని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడైన పాపన్న గౌడ్‌ను ప్రజలు 'తెలంగాణ శివాజీ'గా కీర్తిస్తారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ బహుజనుల అభ్యున్నతికి, సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాలకూరి నరసింహ గౌడ్,సురిగి చలపతి గౌడ్, పాలకూరి యాదయ్య గౌడ్, నకరికంటి యాదయ్య గౌడ్, అనంత స్వామి గౌడ్, మాధగోని రాజేష్ గౌడ్, అయితగోని



లాల్‌బహదూర్ గౌడ్, బొడ్డు నాగరాజ్ గౌడ్, మాధగోని నరేందర్ గౌడ్, పోలగోని ప్రకాష్ గౌడ్, ఈదులకంటి కైలాస్ గౌడ్, గోపగోని పాపయ్య గౌడ్, ఐతగోని విజయ్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, సురిగి నరసింహ గౌడ్, కాటం వెంకన్న గౌడ్, అనంత శ్రీను గౌడ్, జాజుల లక్ష్మయ్య గౌడ్, మాధగోని గణేష్ గౌడ్, మునుకుంట్ల గోపాల్ గౌడ్, శ్రీశైలం గౌడ్, సైదులు గౌడ్, వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

# మోత్కూర్‌లో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**మోత్కూర్, ఆగష్టు 18,వెలుతురు :**

మోత్కూర్ మండల కేంద్రంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ మొగలాయిల దౌర్జన్యాలను ఎదిరించి, 11 కోటలను జయించి,దాదాపు 30 యేండ్లు పరిపాలించి,మొగలయిల నుండి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన బహుజన రాజ్యాధికార పోరాట యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో PACS ఛైర్మెన్ పెలపూడి వెంకటేశ్వర్లు ,మున్సిపల్ కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న ,జిల్లా కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి , తండ సత్తయ్య ,మండల మహిళా అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ , పట్టణ అధ్యక్షురాలు అన్నెపు పద్మ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరసానిపల్లి సందీప్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, అవిశెట్టి కిరణ్, సోషల్ మీడియా ఇంచార్జ్ పాలోజు శేఖరా చారి, మండల నాయకులు ఎడ్ల శ్రీను, ఎడ్ల భగవంత్, సుధగాని పాండు,బుర్ర యాదయ్య,పాముగుండ్ల రవి,పల్లపు సమ్మయ్య,చుక్క వెంకన్న పాల్గొన్నారు.

### ఓబీసీ మోర్చా జిల్లా ఇన్చార్జిగా నియమితులైన పోచం సోమయ్యకు సన్మానం


**మోత్కూర్, ఆగష్టు 18, వెలుతురు :**

భారతీయ జనతా పార్టీ మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా జనగామ జిల్లా ఇన్చార్జిగా నియమితులైన పోచం సోమయ్య సన్మానించారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చాడా మంజుల జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ , ఏనుగు జితేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి జినుకల దశరథ, కార్యదర్శి తీగల శ్రీధర్ గౌడ్, నాయకులు నిలిగొండ మచ్చ గిరి, పుల్కంశివ, తదితరులు పాల్గొన్నారు.



# జ్వరాన్ని నిర్లక్ష్యం చేయెుద్దు

**మునుగోడు,ఆగస్ట్ 18 (వెలుతురు ):**



వానాకాలంలో వచ్చే జ్వరాన్ని నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని డా. తోట నరసింహాచారి సూచించారు. దోమల కాటుకు దూరంగా ఉండాలని,చేతులు, కాళ్లు కప్పే దుస్తులు ధరించాలని తెలిపారు. పరిశుభ్రమైన నీటిని తాగడంతోపాటు వరద, బురద నీటిలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.జ్వరం వచ్చిందని సొంతంగా మందులు వాడుతూ రోజులు గడపొద్దని సూచించారు. తీవ్రమైన జ్వరంతో పాటు తలనొప్పి, వాంతులు,అధిక నిద్రమత్తు, మెడ, ఒళ్లునొప్పులు,ఫిట్స్, మాట్లాడటం లేదా నడవడంలో ఇబ్బంది, స్పృహ కోల్పోవడం, చూపులో మార్పులు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. వానాకాలంలో ప్రతి జ్వరం ప్రమాదకరం కాకపోయినా, ప్రమాదకర లక్షణాలను ముందుగానే గుర్తించడం ముఖ్యమన్నారు.

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- **బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్**

**మోత్కూరు, ఆగస్టు 18, వెలుతురు :**

పేద వర్గాల కోసం నిరంతర కృషి చేసిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, స్థానిక నాయకులు బిరుదు శ్రీనివాస్, బైరగోని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఈఎల్‌వీ భాస్కర్ జన్మదిన వేడుకలు

**మునుగోడు,ఆగస్ట్ 18 (వెలుతురు ):**

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఈఎల్‌వీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఇరుగుదిండ్ల భాస్కర్ జన్మదిన వేడుకలను మునుగోడు మండల టీమ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఉజ్వల రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు నాగరాజుగౌడ్, ఫౌండేషన్ సభ్యుడు పందుల రవితేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఈఎల్‌వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ ప్రజలకు డాక్టర్ ఇరుగుదిండ్ల భాస్కర్ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. నియోజకవర్గ రూపురేఖలు మార్చేందుకు కొత్త నాయకత్వం అవసరమని,అది భాస్కర్‌తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.నిరుపేద ప్రజలకు నిరంత రం అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 25 సైకిళ్లను ఈ ఎల్వి భాస్కర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జంగిలి సాంబయ్య, గూడపూర్ మాజీ సర్పంచ్ కంచి జ్యోతి, కలవలపల్లి మాజీ ఎంపీటీసీ ఒంటెపాక వెంకటమ్మ, పులకరం సైదులు, మేడి చంద్రస్వామి, మోగుదాల శ్యామల, మాదగోని నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



## 20 ఏళ్లుగా రోడ్డు లేదు..
# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఇంకెన్నాళ్లు?

- **అక్కనపెల్లి సైదులు బీజేవైఎం జిల్లా నాయకులు**

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 18:**


20 ఏళ్లుగా రోడ్లు లేవు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఇంకెన్నాళ్లు రామన్నపేట మండల గ్రామాల రోడ్ల దుస్థితిపై బీజేవైఎం నల్లగొండ జిల్లా నాయకులు అక్కేనపల్లి సైదులు తీవ్ర ఆగ్రహం. రామన్నపేట మండల పరిధిలోని జనంపల్లి, ఇస్కిల్లా, కక్కిరేణి, ఉత్తటూరు, మునిపంపుల, దుబ్బాక, పల్లివాడ, కుంకుడుపాముల, ఎన్నారం, తుర్కపల్లి, బాచుప్పల, సూరారం, కొమ్మాయిగూడెం తదితర గ్రామాల ప్రజలు గత 20 సంవత్సరాలుగా సరైన రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రానికి అత్యవసర పనుల కోసం రావాలన్నా, విద్యార్థులు పాఠశాలలు–కళాశాలలకు వెళ్లాలన్నా, రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం ప్రయాణించాలన్నా ప్రజలు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. అధ్వాన్నమైన రహదారుల కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు తీవ్ర గాయాలపాలై జీవితాంతం ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడుతోంది. వృద్ధులు, విద్యార్థులు, మహిళలు, రైతులు నిత్యం భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి. మరోవైపు ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో మెరుగైన వైద్యం అందించేందుకు రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో తగిన అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం ప్రజల ఆందోళనను మరింత పెంచుతోంది. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పేది ఎవరు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ గ్రామాల రహదారుల సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోయాయి.ప్రజలు ఓట్లు వేసిన తర్వాత వారి సమస్యలను పట్టించుకోకుండా, ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజల వద్దకు రావడం ఎందుకు. మైకులు పట్టుకుని ప్రసంగాలు చేయడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ,రాహూల్ గాంధీ పొగడడం తప్ప చేసేది ఏమిలేదు. ప్రజలకు అవసరమైన కనీస రహదారి సౌకర్యం కల్పించడమే ప్రజాప్రతినిధుల అసలు బాధ్యత. ప్రజల ప్రాణాలకు విలువ ఉంది. వాటిని పరిహారాల రూపంలో ఇచ్చే డబ్బుతో కొలవడం సరైంది కాదు. బీజేవైఎం జిల్లా నాయకులు అక్కేనపల్లి సైదులు డిమాండ్ రామన్నపేట మండలంలోని పై గ్రామాలకు తక్షణమే నూతన రహదారుల నిర్మాణం చేపట్టి, ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలి. ఈ సమస్యపై రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక దృష్టి సారించి, రహదారి నిర్మాణాలను పూర్తి చేయడానికి బాధ్యత వహించాలి. లేనిపక్షంలో ప్రజల పక్షాన బీజేవైఎం ఆధ్వర్యంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే నివాసాల ముట్టడి కార్యక్రమం చేపడతాం. 20 ఏళ్ల నిర్లక్ష్యానికి చరమగీతం పాడాలి. గ్రామాలకు రోడ్లు నిర్మించాలి. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి.



# పల్లపు భారతమ్మ మృదేహానికి నివాళులర్పించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 18:**

గ్రామం ఇంద్రపాలనగరం అకాల మరణం చెందిన పల్లపు భారతమ్మ మృతుదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన తెలంగాణా రాష్ట్ర సర్పంచుల ఫోరం జేఏసీ కార్యదర్శి సర్పంచ్ గర్ధాస్ విక్రమ్. ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి,మాజీ ఏఎంసి డైరెక్టర్ మందడి విద్యాసాగర్ రెడ్డి, మంటి లింగ స్వామి, ఈర్లపల్లి మల్లయ్య, చేనేత సహకార సంఘము చైర్మన్ రవ్వ నర్సింహా, బోదాస్ ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ సింగణబోయిన జంగయ్య, రాజన్నగారి అలివేలు, మురళి, పగుడాల వెంకటేష్, మల్లెబోయిన గణేష్, మంటి బిక్షపతి, పుట్టల శంకరయ్య, మెకల నరేందర్, చిన్నపాకకాటేపల్లి మహేష్, చిన్నపాక సురేష్, గర్ధాస్ శ్రీకాంత్, పల్లపు శ్రీను, వడ్లకొండ చింటూ, ఈర్లపల్లి సంపత్ పాల్గొన్నారు.



# పౌల్ట్రీ ఫామ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**నార్కట్ పల్లి వెలుతురు ఆగస్టు 18:**

చిట్యాల మండలం ఎలికట్టే గ్రామంలో పౌల్ట్రీ ఫామ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎలికట్టే గ్రామ 10వ వార్డు సభ్యులు ఉస్కిల్ల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న పౌల్ట్రీ ఫామ్ నుంచి విపరీతంగా ఈగలు, దోమలు వ్యాప్తి చెందడంతో పాటు దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పౌల్ట్రీ ఫామ్ యాజమాన్యానికి పలుమార్లు సమస్యను తెలియజేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. చనిపోయిన కోళ్లను బహిరంగంగా కాల్చడం, అలాగే మృత కోళ్లను బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల తీవ్ర దుర్వాసన వస్తోందని, ఇది గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. మృత కోళ్లను తినడానికి కుక్కలు అలవాటు పడటంతో గ్రామంలో కుక్కల సంచారం కూడా విపరీతంగా పెరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పౌల్ట్రీ ఫామ్‌ను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉస్కిల్ల నాగరాజు డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.



# సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కష్టజీవుల రాజ్యం కోసం పోరాటం చేద్దాం

- **ఎర్ర రవీందర్, బావుండ్లపల్లి బాలరాజు**

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 18:**

సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి సందర్భంగా స్థానిక సుభాష్ సెంటర్లో పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవీందర్ జిల్లా సహాయ కార్యదర్శి భావనల పెల్లి బాలరాజు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో కష్టజీవుల రాజ్యం కోసం పోరాటం చేయాలని మాట్లాడినారు. పాపన్న విగ్రహం ట్యాంకుబండు పై ఏర్పాటు చేయాలని 10 సంవత్సరాల నుండి కేజీ కేఎస్ సుదీర్ఘంగా పోరాటం చేసిన ఫలితంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. అదేవిధంగా కల్లుగీత కార్మికుల సమస్యలు పెండింగ్ ఎక్స్గ్రేషియా సహకార సంఘాలకు 6000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని అర్హులైన వారందరికీ



మోటర్ బైక్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ సమావేశంలో కేజీ కేఎస్ మండల అధ్యక్షులు కునూరు మల్లేశం మండల కోశాధికారి మునుకుంట్ల లెనిన్, కునూరు శ్రీనివాస్, కొండ మల్లేశం, కంభంపాటి శ్రీనివాస్, బాలగోని నరసింహ, గంగపురం యాదయ్య, బోయపల్లి రామలింగయ్య, ఎర్ర మహాలింగం, చెరుకు శివరాజా, గోపగోనిని శంకరయ్య, కోనూరు నరసింహ, గుండు లింగయ్య, ఆకిటి యాదయ్య, ఎర్ర మల్లేశం, వీరమల్ల ముత్తయ్య, గోపగోని నరసింహ, గోపగోని సహదేవు, వీరమల్ల శివకుమార్, శంకర్ ,గోపగోని గోపాల్ ,ఆకిటి స్వామి, కొత్త మల్లేశం, బావుండపల్లి సత్యం, కల్లూరి మల్లేశం, వీరమల్ల లింగస్వామి, కోనూరు సుధాకర్, కొండ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్స్ బహుకరణ



**రామన్నపేట వెలుతురు ఆగస్టు 18:**

వెల్లంకి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం వెల్లంకి గ్రామ మాజీ ఎంపీటీసీ,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి ప్రాథమిక పాఠశాలకు రెండు కంప్యూటర్లను మరియు ఒక ప్రింటరును బహుకరించారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ సర్పంచ్ ఇడెం రాధ, శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులందరూ కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు శిథిలావస్థలో ఉన్న గదుల స్థానంలో కొత్త గదులను ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేయించాలని కోరారు. మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుంటామని, అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న గదుల స్థానంలో రెండు అదనపు గదులను ఎమ్మెల్యే సహకారంతో తీసుకువస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్ పర్సన్ పులగం సులోచన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి , ఉయ్యాల బిక్షమయ్య, మందుగుల వెంకటయ్య , ఇడెం స్వరూప సేవా ట్రస్ట్ చైర్మన్ ఇడెం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దులు, నాయకులు గంజి నర్సింహ, భాస్కర్, చక్రపాణి, గోషిక కొండల్ రెడ్డి, కనుత్తాల భాస్కర్ రెడ్డి, ఎడ్ల సంజీవ రెడ్డి, రుద్ర వెంకటేష్, మిరియాల నరేశ్, మిరియాల వెంకటేష్, గోధుమల సోమప్ప పాల్గొన్నారు.

# బెల్లి ఉపేందర్ కుమార్ యాదవ్ అలేఖ్య పెళ్లిరోజు అన్నదానం

**నార్కెట్ పల్లి, వెలుతురు ఆగస్టు 18:**

నార్కెట్ పల్లి వాస్తవ్యులు గురుస్వామి బెల్లి వెంకటేశ్వర్లు – పద్మ కుమారుడు కోడలు పెళ్లిరోజున నిరుపేదల, నిస్సహాయులకు బాటసారులకు 100మందికీ మనం స్వచ్ఛంద సంస్థలో 624 రోజున అన్నదానం చేయడం జరిగింది,బెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా కొడుకు పెళ్లిరోజున ఇంతమంది పేదల ఆకలి తీర్చేలా ఆశీర్వదించిన ఆ భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ వ్యవస్థాపకులు ధైద నాగరాజు మాట్లాడుతూ నార్కెట్ పల్లి మండల పరిధి మరియు 40 గ్రామం లో పెద్ద గురువుగా భావించే బెల్లి వెంకటేశ్వర్లు మా సంస్థ లో అన్నదానం చేపియటం మాకు చాల సంతోషంని ఇచ్చింది ఈ రోజు అన్నారు, వారి చేతిమిదిగా గుడిలో ఎన్నో అన్నదానంలు, మాలలు, గుడి నిర్మాణంలు చేపట్టి వాటి యోగక్షేమలు చూసుకుంటున్న వ్యక్తి బెల్లి వెంకటేశ్వర్లు , వారు ఇలాగే ఇంకా ఎన్నో మంచి పనులకు శ్రీకారం చుట్టాలి అని, వారి కుటుంబం ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో 12వార్డ్ మెంబర్ బోయపల్లి ధనలక్ష్మి శ్రీను పాల్గొన్నారు.



# కోహిర్‌లో విద్యుత్ సమస్యలపై వేగవంతమైన చర్యలు

- **గత ఆరు నెలల్లో 3,100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు....**
- **మిగిలిన సమస్యలను కూడా విడ తలవారీగా పరిష్కరిస్తాం: చైర్మన్ ఎం. అశోక్...**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 18:**

నూతనంగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీ పరిధిలో దీర్ఘకాలంగా నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో తరచూ విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించి, విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమస్యను పరిష్కరించేందుకు జిల్లా విద్యుత్ అధికారిని కలిసి వినతిపత్రం అందజేసి, కోహిర్ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో ప్రజల దైనందిన అవసరాలతో పాటు వ్యాపార కార్యకలాపాలకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని అధికారులకు వివరించినట్లు పేర్కొన్నారు.తమ విజ్ఞప్తికి విద్యుత్ అధికారులు సానుకూలంగా స్పందించి, మున్సిపాలిటీ పరిధిలో గత ఆరు నెలల్లో సుమారు 3,100 కేవీ సామర్థ్యంతో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు చైర్మన్ తెలిపారు. దీంతో దాదాపు అన్ని వార్డుల్లో విద్యుత్ సమస్యలు గణనీయంగా తగ్గాయని, ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుతున్నట్లు చెప్పారు.విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంతో పాటు ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చామని అశోక్ తెలిపారు. విద్యుత్ సమస్యల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో చిన్నపాటి సమస్యలు ఉన్నట్లయితే వాటిని కూడా గుర్తించి విడతలవారీగా పరిష్కరించేందుకు విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటామని



వెల్లడించారు.కోహిర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో విద్యుత్ మౌలిక సదుపాయాలు కీలకమని, భవిష్యత్తులో అవసరాలకు అనుగుణంగా మరిన్ని చర్యలు చేపడతామని చైర్మన్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హన్నాన్ జావీద్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామ కురుమ యువత నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- **కురుమ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా చెరుకు శంకర్, ప్రధాన కార్యదర్శిగా చిందం శంకర్ నియామకం**

**మంచాల వెలుతురు ఆగస్టు18:**

మంచాల మండలం.ఆరుట్ల గ్రామకురుమ సంఘం కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పా టు చేశారు ఈసమావేశంలో కురుమ యువత సంఘం అభివృద్ధి ఐక్యత మరియు సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న కురుమ సంఘం పెద్దలు ఈకార్యక్రమం కురుమ కుల పెద్దల సమక్షంలో నూతన కమిటీ ఏర్పాటుచేశారు నూతన కమిటీ కురుమ యువజన సంఘం అధ్యక్షుడిగా చెరుకు శేఖర్ ఉపాధ్యక్షులుగా ఆర్ల శ్రీ కాంత్ అరిగే పర్వతాలు చెరుకు వెంకటేష్ ప్రధానకార్యదర్శిగాచిందం శంకర్ సహాయ కార్యదర్శులుగాచిందం శేఖర్ ఆవ సురేష్ చెరుకు గణేష్ ఆర్ల శ్రీనివాస్ కొండన శ్రీకాంత్ కోశాధికారి మార మల్లేష్ సోషల్ మీడియా ఇంచార్జ్ లు చిందం శ్రీకాంత్ ఆర్ల వంశీ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్లు తెలిపారు ఈకార్యక్రమంలో పెద్దకురుమ మార బీరప్ప సెల్వోజి అరిగే కృష్ణయ్య కమిటీ స భ్యులు చిందం నరసింహ





ఆర్ల యాదయ్య రావుల వెంకటయ్య చెరుకు శ్రీశైలం గార్ల సమక్షంలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈకార్యక్రమంలో శ్రీబీరప్ప స్వామి దేవాలయ కమిటీసభ్యు లు చిందం ఐలయ్య ఆర్ల శ్రీనివాస్ చిందం శ్రీశైలం మార లక్ష్మణ్ అరిగే ఐలయ్య ఆవ పర్వతాలు అరిగే శ్రీనివాస్ రావుల మహేశ్ చెరుకు లింగం మరియు కురుమ కుల బాంధవులు అందరూ పాల్గొన్నారు.

# ప్రజల మద్దతుతో అధికారాన్ని నిర్మించిన పాపన్న పోరాటం విప్లవాత్మకం

- **ప్రజలకే అధికారం ఉండాలన్న ఆయన సందేశం నేటికీ సజీవం: డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి ఆగస్టు 18 వెలుతురు:**

అణగారిన వర్గాలు కేవలం పాలనను అనుసరించే ప్రజలు మాత్రమే కాదని, తమ హక్కుల కోసం పోరాడుతూ తమ నాయకత్వాన్ని తామే నిర్మించుకోగలరని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తన జీవితంతో నిరూపించారని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతిని పురస్కరించుకుని గౌడ సంఘం, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాచమల్ల శేఖర్ గౌడ్ ఆహ్వానం మేరకు కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాండ్, మూసాపేట్‌లో నిర్వహించిన జయంతి వేడుకలకు డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రజల శ్రమతో నిర్మితమైన రాజ్యంలో ప్రజలకే అధికారం ఉండాలనే పాపన్న సందేశం నేటికీ సజీవంగా ఉందన్నారు. ఒక శ్రమజీవి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రజల మద్దతుతో అధికారాన్ని నిర్మించడం చారిత్రకంగా విప్లవాత్మక పరిణామమని పేర్కొన్నారు. ఆ కాలంలో



భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దార్ల వంటి స్థానిక అధికార కేంద్రాల ఆధిపత్యం సామాన్య ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపేదని ఆయన వివరించారు. ఈ పరిస్థితులను చూసిన పాపన్నలో తిరుగుబాటు భావం బలపడిందని, అయితే తన అసంతృప్తిని వ్యక్తిగత పోరాటానికే పరిమితం చేయకుండా వివిధ సామాజిక వర్గాల ప్రజలను సమీకరించి శక్తివంతమైన ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు. రాజ్యాధికారం ప్రధానంగా వంశపారంపర్యంగా సంక్రమించిన కాలంలో ఒక శ్రమజీవి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రజల మద్దతుతో అధికారాన్ని సాధించడం సామాన్య విషయం కాదని అన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పాపన్న చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఓటమిని అంతిమంగా భావించక పోవడమే పాపన్న జీవితంలో కనిపించే గొప్ప గుణం. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నేటి తరం ముందుకు సాగాలి" అని సత్యం శ్రీరంగం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్, బి-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డివిజన్ అధ్యక్షుడు దెంది అరవింద్ రెడ్డి, శేరి సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, ఏఎంసీ డైరెక్టర్లు ఫణికుమార్, సుధాకర్ రెడ్డి, భిక్షపతి గౌడ్, డివిజన్ మాజీ అధ్యక్షులు సతీష్ గౌడ్, కేబుల్ శ్రీను, రంగమోహన్, నితీష్ గౌడ్, మణి గౌడ్, స్వరూప గౌడ్, పొన్నం రజిత గౌడ్, బచ్చు మల్లి, ప్రభాకర్, కిరణ్, పాండు ముదిరాజ్, శ్రీధరాచారి, కళ్యాణ్ బాబు, దుర్గాప్రసాద్ తదితర గౌడ సంఘం సభ్యులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి ఆగస్టు 18:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. చింతల్ సర్కిల్ పరిధిలోని చింతల్, గిరి నగర్, రంగారెడ్డి నగర్, జగద్గిరిగుట్ట, రోడా మేస్త్రి నగర్ డివిజన్లకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు (BLAలు), ముఖ్య నాయకులతో సమావేశాన్ని చింతల్ డివిజన్‌లోని భగత్ సింగ్ నగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను నాయకులు, కార్యకర్తలకు వివరించారు.

అదేవిధంగా రెండో విడత కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్




ఏజెంట్లు చేపట్టాల్సిన కార్యక్రమాలు, బాధ్యతలను క్లుప్తంగా వివరించారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఇన్‌చార్జి హనుమంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బిల్లా వెంకటేష్, మధుసూదన్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు మోటే శ్రీనివాస్ యాదవ్, రమేష్ మంజూల్కర్, షాకీర్, అఖిల్, మల్లం శీను, చోటు, సలీం, బలరాం పాల్గొన్నారు.

# 12 మందితో మొదలై.. 12 వేల మందితో సైన్యం నిర్మించిన వీరుడు పాపన్న గౌడ్

- **జహీరాబాద్‌లో జై గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు...**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 18:**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆనాటి సామాజిక దౌర్జన్యాలు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప పోరాటయోధుడని జై గౌడ సంఘం నాయకులు కొనియాడారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని శ్రీనివాస్ మహల్ ఫంక్షన్ హాల్‌లో జై గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. కేవలం 12 మందితో ప్రారంభమైన పాపన్న గౌడ్ పోరాట సైన్యం క్రమంగా 12 వేల మందికి పెరిగిందని తెలిపారు. ఆనాటి పాలకుల దౌర్జన్యాలు, అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల తరపున ఆయన ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు.ఈస్ట్ ఇండియా కంపెనీ, మొగల్ పాలకులపై పాపన్న గౌడ్ వీరోచితంగా పోరాడారని, ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల కోసం పోరాడిన ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు దిగ్వాల్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు విట్టల్ గౌడ్, నారాయణ్ గౌడ్, తుల్జారం గౌడ్, అంజి గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు, గౌడ కుల బంధువులు పాల్గొన్నారు.

# ఆరుట్లలో నేడు జరిగే పోచమ్మ బోనాల ఉత్సవాలకు రావాలి

- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారిని ఆహ్వానించిన**
- **ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ ఆరుట్ల గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరిన పాలకవర్గం సభ్యులు**

**మంచాల వెలుతురు ఆగస్టు18:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నేడు జరిగే ఊరు పోచమ్మ బోనాల ఉత్సవాలకు రావాల ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రంగారెడ్డి గారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శా లువతో సన్మానించి ఆహ్వానించిన ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి



శోభకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులు అనంతరం ఆరుట్ల గ్రామం లో సీసీ రోడ్ల నిర్మాణానికి వివిధ మౌలికవసతుల పనులకు అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆరుట్ల గ్రా మ అభివృద్ధి కోసం నాసహకారం ఎల్లప్పుడూ ఉంటుంది.తప్పకుండా నిధులు మంజూరు చేస్తా అనిభరోసా ఇచ్చారు ఎమ్మెల్యేగారు వెంటనే స్పందించినందుకు ఎమ్మెల్యే గారికిగ్రామపంచాయ తీ పాలకవర్గం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో మంచాల మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎడ్మనరేందర్ ఆరుట్ల గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కొండిగారి శ్రా వణ్ కుమార్ పందిశేఖర్ పున్నం రాము రావుల జంగయ్య మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ మాడుగుల బాలమని కృష్ణగౌడ్ మొర్రిపద్మ ఐలయ్య లాలగారి మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభూ హనుమాన్ పాద స్థలములో నూతన ఆలయ నిర్మాణ భూమి పూజ

- **నారాయణఖేడ్ శ్రీకృష్ణ బృందావన కాలనీ**

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 18 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో త్రేతా యుగములో రామ సేవకై సంచరిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి వారు ప్రస్తుత నారాయణఖేడ్ పట్టణములో ఒక పాదము కొండాపూర్ హనుమాన్ మందిరం స్థలము దగ్గర ఒక పాదం పెట్టినట్టు మనకు స్థల పురాణములు తెలియజేస్తున్నాయి... యావత్ నారాయణఖేడ్ భక్తులు హనుమాన్ పాద స్థలములో నూతన భవ్యమైన ఆలయ నిర్మాణం కొరకు తేదీ 19.8.2026 బుధవారం రోజు ఉదయం 5.15 నిమిషాలకు శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు ఈ ఆలయ నిర్మాణము కొరకు సంకల్పించినారు ఈ ఆలయ నిర్మాణం ద్వారా నారాయణఖేడ్ పట్టణము ఒక యాత్ర స్థలంగా మారనున్నది... కావున సమస్త భక్తులు ఈ భూమి పూజ కార్యక్రమంలో మరియు



ఆలయ నిర్మాణం కొరకు సహాయ సహకారాలు అందించి భవ్యమైన ఆలయ నిర్మాణం కొరకు మీ వంతు సహాయ సహకారాలు అందించగలరు ప్రార్థన.. ఆహ్వానించువారు. సమస్త నారాయణఖేడ్ భక్త ప్రజలు మరియు శ్రీకృష్ణ బృందావన్ కాలనీ.. 19.8.2026 బుధవారం భూమి పూజ కార్యక్రమంలో అందరూ ఆహ్వానితులే.. అన్నప్రసాద వితరణ కలదు..



# గుర్తింపు లేని శ్రీ చైతన్య స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

- **పి.డి.ఎస్.యు డివిజన్ కార్యదర్శి ఈ. గోపాల్...**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 18:**

జహీరాబాద్ పట్టణంలో గుర్తింపు లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు డివిజన్ కమిటీ నాయకులు ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం పి.డి.ఎస్.యు డివిజన్ కార్యదర్శి ఈ. గోపాల్ మాట్లాడుతూ.. విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడుతున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పాఠశాలను నిర్వహించడం సరికాదన్నారు. సంబంధిత యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. విద్యను లాభార్జన దిశగా తీసుకెళ్లే




విధానాన్ని వెంటనే విరమించుకోవాలని హెచ్చరించారు. అధికారులు తక్షణమే స్పందించకపోతే పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కే. వరలక్ష్మి, పి. హారిక, పి. భాగ్యశ్రీ, కే. అంజలి, బి. సాయి ప్రియ, పి. ప్రియాంక, మీరా షా, సునీల్, ఈ. చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లోని 16వ వార్డులో నూతన యూపీహెచ్‌సీ కేంద్రం పరిశీలన

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 18:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు, ప్రభుత్వ పాఠశాల నంబర్–2 ఎదురుగా నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ)ను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మహమ్మద్ యూనుస్, కమిషనర్ ప్రభాకర్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, డీఎంహెచ్‌ఓ, వైద్యాధికారి పరిశీలించారు. నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా మిగిలిన పనులు, అవసరమైన సౌకర్యాలు, మౌలిక వసతులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.



# ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

- వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి.
- 14 నుంచి 15 సంవత్సరాలలోపు ఆడ పిల్లలకు HPV టీకాలు ప్రతి ఒక్కరికి ఇప్పించాలి. 100% లక్ష్యాన్ని సాధించాలని కోరారు.
- నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ సర్వే రెగ్యులర్ గా చేస్తూ స్క్రీనింగ్, ఫాలోఅపును నిరంతరం నమోదు చేయాలి. ఎన్సిడి క్లీనింగ్ అండ్ ఫాలోఅప్ ను 100% నమోదు చేయాలి.
- గర్భిణీ స్త్రీల పరీక్షలు, సేవలు , వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం సమర్థ వంతంగా నిర్వహించాలి.
- అన్ని రకాల మందులు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో & బస్తీ దవాఖా నాలలో అందుబాటులో ఉన్నవని తెలియజేశారు.
- అన్ని రకాల పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.
- మురికివాడాలలో (స్లమ్స్)లో నివసిస్తున్న పేద ప్రజలకు క్రమం తప్పకుండా ఆరోగ్య సేవలు అందించాలి.
- సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలి
- డా: పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య & ఆరోగ్యశాఖ అధికారి, హైదరాబాద్.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

అమీర్పేట్ క్లస్టర్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, బస్తీ దవాఖాన, ఆర్ బి ఎస్ కే చెందిన వైద్యాధికారులు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ANMలు మరియు ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం మంగళవారం రోజున యశోద హాస్పిటల్ సోమాజిగూడ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా DM&HO గారు మాట్లాడుతూ, హెచ్పీవీ టీకాలు 14 నుంచి 15 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు ప్రతి ఒక్కరికి ఇప్పించాలి. 100% లక్ష్యాన్ని సాధించాలి. నాన్ కమ్యూనికేబులు డిసీస్ స్క్రీనింగ్, ఫాలోఅపు క్రమం తప్పకుండా ప్రతిరోజు నమోదు చేయాలి. 100% లక్ష్యాన్ని సాధించాలి. ఇంకా ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ జాతీయ , రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సూచికల వారిగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాల అమలులో వేగం పెంచి సత్వరమే పూర్తి చేయాలని కోరారు.ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను సమర్థ వంతంగా అందించడం ప్రతి ఆరోగ్య సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, గర్భిణీల సంరక్షణ,సేవలు, శిశు టీకాలు, అంటువ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ మరియు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికున్ గునియా పై ఇంటింటి ఆరోగ్య సర్వేలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే, ఆరోగ్య సేవల పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించి, ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని ఆదేశించారు. టీబి రోగులకు నిక్షయ్ పోషన్ యోజన ద్వారా ఇచ్చే పేమెంటును సత్కారమే అందించాలి సూచించారు. గర్భిణి హెచ్ఐవి ఎయిడ్స్ రోగులు ART సెంటర్లకు వెళ్లి చికిత్స తీసుకునే విధంగా సిబ్బంది పనిచేయాలి సూచించారు. ఓపి సేవలు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 4 గంటలకు నిర్వహించాలని కోరారు.

★ మెడికల్ ఆఫీసర్స్, సూపర్ వైజరీ సిబ్బంది తప్పకుండా అన్ని ఆరోగ్య కార్యక్రమాలను పర్యవేక్షణ చేసి ఫీల్డ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ మన ఆరోగ్య కార్యక్రమాల ఇండికేటర్స్ సకాలంలో పూర్తయ్యేటట్టు, చర్యలు తీసుకోవాలని కోరారు.




★ ఆరోగ్య సేవలు అందించడంలో వైద్యులు, ఇబ్బంది అలసత్వము వహించకూడదు అని కోరారూ

ఈ సమావేశంలో డా: శ్రీధర్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. శ్రీ కళా , డా. సాయిబాబా,ఆశ్రిత రెడ్డి , డా . హేమలత , డా. మురళీధర్ సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ , జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, ఇంచార్జ్ మలేరియా అధికారి ఆంజనేయులు,పాల్గొని వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో హాజరైన వైద్యాధికారులు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ANMలు మరియు ఆశా కార్యకర్తలకు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు , దిశా నిర్దేశం చేశారు.

### 22-A జాబితాలో పొరపాటుగా
## నమోదైన పట్టా భూములను పరిశీలిస్తాం

- ప్రజలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు: జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 18:**

22-A జాబితాకు సంబంధించిన అంశాలపై ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులు మరియు చట్టపరంగా నిషేధిత జాబితాలో చేర్చాల్సిన భూములను మాత్రమే నిబంధనల ప్రకారం 22-A జాబితాలో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ రికార్డుల నిర్వహణ, 22-A జాబితాకు సంబంధించిన అంశాలు, ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తులు, భూ రికార్డుల సవరణ ప్రక్రియ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ 22-A జాబితాలో నమోదైన భూములకు సంబంధించి కొన్ని సందర్భాల్లో పాత సర్వే నంబర్లు, కొత్త సర్వే నంబర్లకు జరిగిన మార్పులు, సరిహద్దులు, భూముల విభజన తదితర వివరాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. పాత సర్వే నంబర్ల ఆధారంగా ఉన్న భూములు, అనంతరం వచ్చిన సర్వే నంబర్లలో మిగిలిపోయిన భూములు, సరిహద్దుల ఆధారంగా స్పష్టత అవసరమైన అంశాలను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే హైకోర్టు, సుప్రీంకోర్టు తదితర న్యాయస్థానాల తీర్పుల ఆధారంగా సంబంధిత భూములకు వర్తించే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. భూ రికార్డులకు సంబంధించి పహాణీలు, రిజిస్ట్రేషన్ రికార్డులు, పాత సర్వే నంబర్లు, సర్వే రికార్డులు, ఇతర సంబంధిత ప్రభుత్వ రికార్డులను సమగ్రంగా పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. కేవలం ఒక రికార్డును ఆధారంగా చేసుకుని నిర్ణయం తీసుకోకుండా, సంబంధిత అన్ని రికార్డులను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

**ULC భూములపై ప్రత్యేక పరిశీలన**

పట్టణ ప్రాంతాల్లో గతంలో Urban Land Ceiling (ULC)కు సంబంధించిన భూములు కూడా ఉన్నాయని, వాటికి సంబంధించిన రికార్డులను ప్రత్యేకంగా పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, ముఖ్యంగా GO 765 వంటి ఉత్తర్వుల ఆధారంగా గతంలో జరిగిన చర్యలు, డిప్రెషన్/విముక్తి తదితర అంశాలను పరిశీలించి, అర్హత ఉన్న భూముల విషయంలో నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గతంలో భూ రికార్డులను సవరించుకోని వారు లేదా సంబంధిత ప్రక్రియను పూర్తి చేయని వారు నిబంధనల ప్రకారం సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, రెవెన్యూ అధికారులను సంప్రదించి తమ భూ రికార్డులను పరిశీలించుకోవాలని సూచించారు.



**HMDA పరిధిలోని భూములపైనా పరిశీలన**


HMDA పరిధిలోని భూములకు సంబంధించి కూడా రికార్డులను పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వానికి చెందిన భూములు, ప్రభుత్వ ఆస్తులు మరియు చట్టపరంగా 22-A పరిధిలోకి వచ్చే భూములను మాత్రమే సంబంధిత నిబంధనల ప్రకారం గుర్తించి జాబితాలో ఉంచాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. "జెన్యూన్ పట్టా భూమి ఏదైనా పొరపాటున 22-A జాబితాలో నమోదై ఉంటే ప్రజలు అధైర్యపడాల్సిన అవసరం లేదు. అటువంటి భూములను కూడా త్వరలో పరిశీలించి, అందుబాటులో ఉన్న రికార్డులు మరియు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటాం" అని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగకుండా, అందుబాటులో ఉన్న పహాణీలు, రిజిస్ట్రేషన్ రికార్డులు, పాత సర్వే వివరాలు, సరిహద్దులు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయస్థానాల తీర్పులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని భూ రికార్డులకు సంబంధించిన సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

## సామాజిక సమానత్వం కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

- బడుగు—బలహీన వర్గాల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 18:**

సామాజిక సమానత్వం, బడుగు—బలహీన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి పిలుపునిచ్చారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆమె సూచించారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, హక్కులు లభించేలా కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితం, ఆయన ఆశయాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొంటూ, ఆయన చూపిన ధైర్యం, సామాజిక స్పృహ, సమానత్వ భావనలను నేటి తరానికి చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో సామరస్యం, సోదరభావం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి కేషురామ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగే మల్లేష్ యాదవ్, టీపీసీసీ కార్యదర్శి శివకుమార్, కాంగ్రెస్ నాయకులు మంగమ్మ, రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బండ ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి రవి గౌడ్, కసర మౌని కృష్ణ యాదవ్, శ్యామ శంకర్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ సుధాకర్ గౌడ్, శ్రీశైలం గౌడ్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మైలార్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయ్

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 18:**

రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వైద్య కేంద్రంలోని వైద్య సేవలు, రోగుల నమోదు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, ల్యాబొరేటరీ సేవలు, శుభ్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, మందులు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల ప్రయోజనాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రోగులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్యం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, అవసరమైన మందుల నిల్వ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సిబ్బంది సేవలు అందించాలని సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### HIV/AIDS అవగాహన
## కోసం రంగారెడ్డి జిల్లాలో భారీ బైక్ ర్యాలీ




- ర్యాలీని ప్రారంభించిన DM&HO డాక్టర్ స్వర్ణ కుమారి

**రంగారెడ్డి, వెలుతురు ఆగస్టు 18:**


మంగళవారం నాడు HIV/AIDSపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించేందుకు రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో Intensified IEC Campaignలో భాగంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ బైక్ ర్యాలీని రంగారెడ్డి జిల్లా DM&HO డాక్టర్ స్వర్ణ కుమారి ప్రారంభించారు, అదనపు DM&HO డాక్టర్ పాప రావు, DTO డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. District Integrated Strategy for HIV/AIDS (DISHA) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ ర్యాలీలో TGSACS ఐసిటీసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సెంటర్స్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అలాగే ఆరోగ్య శాఖ సిబ్బంది, యువత, ASHA కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, నాకో ప్రతినిధులు తదితరులు ర్యాలీలో పాల్గొని HIV/AIDSపై ప్రజలకు అవగాహన కల్పించారు.బైక్ ర్యాలీలో HIV/AIDS నివారణ, సురక్షిత జీవన విధానం, పరీక్షలు, చికిత్స, వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడం వంటి అంశాలపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. బైక్‌లపై అవగాహన పోస్టర్లు, బ్యానర్లు ప్రదర్శిస్తూ ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ HIV/AIDSపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి పట్ల ఉన్న అపోహలను తొలగించాలని సూచించారు. HIVతో జీవిస్తున్న వారిని వివక్షకు గురిచేయకుండా వారికి గౌరవం, అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.HIV/AIDSకు సంబంధిం చిన సందేహాలు, సలహాల కోసం 1097 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో TGSACS ఐసిటీసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సెంటర్స్ సిబ్బంది, జిల్లా ఆరోగ్య శాఖ సిబ్బంది, నాకో ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గారి 376 జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- సర్దార్ పాపన్నగౌడ్ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి.
- ఆయన పోరాటం చరిత్రలో నిలిచేలా కాంగ్రెస్ సర్కార్ కృషి
- ఇబ్రహీంపట్నం చెరువుకట్టపై ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటు చేస్తాం

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 18:**

ఇబ్రహీంపట్నం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లాగీత కార్మిక సంఘం నాయకుడు తాళ్ల శ్రీశైలం గౌడ్ పాండాల నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హా జరైన ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముందుగా ఇబ్రహీంపట్నంకట్టపైన ఉన్న స ర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఈసందర్భం గా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తన జనం కోసం మొ ఘల్ చక్రవర్తులను సైతం ఎదురించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పోరాట యోధుడి ధైర్యసాహసం త్యాగాలను గుర్తుచేసుకున్న ఆయన పాపన్న పోరాటం చరిత్ర మరువ దన్నారు తెలంగాణ గడ్డ నుంచి మొఘల్ పాలకులపై పోరాడిన పాపన్నగౌడ్ ధీరత్వం ఎప్పటికీ నిలిచిపోయేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పిన ఎమ్మెల్యే ఇందులో భాగంగానే ఆ యన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు కులవృత్తుల పరిరక్షించుకోవాల్సి న అవసరం ఉందన్న మల్‌రెడ్డి రంగా రెడ్డి తాటిచెట్లను నరికే వారి పాలిట మరో పాపన్నగౌడ్‌గా మారాలని పిలుపునిచ్చారు.ఇందుకు తన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు ప్రజానేతధ ర్మభిక్షం విగ్రహాన్ని ఇబ్రహీంపట్నం చెరువుకట్టపై ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈసందర్భంగా హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ (మామ) తాళ్ళమహేష్ గౌడ్ కౌన్సిలర్ నీలా బాను గౌడ్ పోల్కంపల్లి గ్రామసర్పంచ్ గుండ్ల కొండల్ గౌడ్ న్యాయవాదులు రాములు గౌడ్ జగన్ గౌడ్ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీనాయకులు భూపతిగళ్ళ మహిపాల్ కొత్త కురుమమం గమ్మ శివకుమార్ మంచాల మండలం వైయస్సార్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరిగౌడ సంఘం నాయకులు వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ దూసరి బాలశివుడు గౌడ్ ఉడు తల సతీష్ గౌడ్ తాళ్ళ కృష్ణ గౌడ్ బోయపల్లి సుధాకర్ గౌడ్ పాండాల సుధాకర్ గౌడ్ భాను గౌడ్ వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు గీతాకార్మికులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# 20, 21, 16వ డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

- **కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 18:**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 20, 21వ డివిజన్లలో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న పైప్ డ్రైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ బండి సంజయ్ కుమార్ గారు , నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడమే లక్ష్యంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం 16వ డివిజన్‌లో 15వ ఫైనాన్స్ నిధులతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయిన అనంతరం డివిజన్ ప్రజలకు మంచినీటి సరఫరా మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీరు, డ్రైనేజీ, రహదారులు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి



ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు.అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని మేయర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను సమన్వయంతో చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్లు వరాల నర్సింగం, పర్వతం మల్లేశం, కాంతాల జగన్ రెడ్డి, బండ రమణారెడ్డి, వంగల పవన్, బండారి వేణు, బోయిన్పల్లి ప్రవీణ్ రావు, గాజా రామ శివ రాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరు తుది జాబితా వచ్చేవరకు 'బీఎల్ఏ-2'లు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

- **ఎస్ఐఆర్ ఫేజ్ -2 పై కరీంనగర్, మానకొండూర్ నియోజకవర్గ శ్రేణులకు బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ఆంతోనీ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం దిశా నిర్దేశం**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 18:**

తెలంగాణలో ఓటరు తుది జాబితా వెలువడే వరకు బూత్ లెవెల్ ఏజెంట్-2 లు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ఓటర్లకు అవగాహన కల్పించాలని బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ ఆంతోనీ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ఫేజ్ 2 ప్రక్రియపై మంగళవారం కరీంనగర్, మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ శ్రేణులతో వేర్వేరుగా ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం విడుదల చేసిన ముసాయిదా డ్రాఫ్ట్ లిస్టులో ఆబ్సెంట్ , షిఫ్టెడ్ , డూప్లికేట్ ఓట్లు అత్యధికంగా ఉన్నట్లు తేలిందని, డ్రాఫ్ట్ లిస్ట్ విడుదల కావడంతో తమ ఓటు ఉందో లేదోననే ఆందోళన కరీంనగర్, మానకొండూర్ నియోజకవర్గ ఓటర్లలో నెలకొన్న. దృశ్య పార్టీ శ్రేణులు వారికి అండగా ఉండి పూర్తి భరోసా కల్పించాలని కోరారు.ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరుతో ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ ద్వారా సరిచూసుకోవచ్చని నేతలు సూచించారు. ఒకవేళ అర్హత ఉండి కూడా ముసాయిదా జాబితాలో పేరు లేకపోతే వెంటనే సంబంధిత బీఎల్ఓ లేదా ఎన్నికల అధికారులను సంప్రదించేలా ఓటర్లకు సహాయం చేయాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల అధికారుల నుండి నోటీసులు అందుకున్నటువంటి ఓటర్లు నిర్దేశిత గడువు సెప్టెంబర్ 16 లోగా సరైన ఆధారాలతో స్పందించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు బీఎల్ఏ-2లు తగిన సహకారం అందించాలని నేతలు సూచించారు.ఫారం-6: కొత్త ఓటరు నమోదు కోసం, ఫారం-7: ఓటుపై అభ్యంతరాలు లేదా తొలగింపుల ప్రక్రియ కోసం. ఫారం -8: ఓటరు వివరాలలో మార్పులు లేదా సవరణల కోసం వినియోగించాలని సూచించారు. ఎస్ ఐఆర్ జిల్లా ఇంచార్జీ హరిబాబు మాట్లాడుతూ. రాష్ట్రంలో అక్టోబర్ 19వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల కానున్న నేపథ్యంలో, అప్పటివరకు రెండు నియోజకవర్గాల్లోని ప్రతి బూత్ స్థాయిలో పార్టీ ప్రతినిధులు అలర్ట్‌గా ఉంటూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బాధ్యతగా పనిచేయాలని వారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు, ఎస్ ఐ ఆర్ జిల్లా ఇంచార్జి హరి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి



తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వాసాల రమేష్, గుజ్జ శ్రీనివాసరావు, నాంపల్లి శ్రీనివాస్ , మానకొండూరు ఎస్ఐఆర్ కన్వీనర్ రంగు భాస్కరాచారి, బి ఎల్ ఏ 1, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మానకొండూరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి , మండల, జోన్ అధ్యక్షులు, ఇంచార్జి లు, బిఎల్ఏలు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీస్ కానిస్టేబుల్ జర్పుల సాయికుమార్ నాయక్ మృతి ఘటనపై సామాగ్రా విచారణ జరపాలి

- **పోలీస్ కానిస్టేబుల్ సాయికుమార్ నాయక్ కుటుంబ సభ్యులు**



**మంచాల వెలుతురు ఆగస్టు18:**

మంచాల మండలం ఈనెల ఆగస్టు 12వ తేదీ రోజు ఎల్ బి నగర్ ఏసీపీ కార్యాలయంలో రంగా రెడ్డి జిల్లా మంచాల మండలం బండలేమూర్ గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ సాయికు మార్ నాయక్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే పోలీస్ కానిస్టేబుల్ సాయికుమార్ నాయక్ ఆత్మహత్య చేసుకోలేదు అని బంధువుల ఆవేదన సాయికుమార్ నాయక్ మృతి ఘటనపైపూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ ఎల్ బి నగర్ ఎసిపి కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సిపి మేడమ్ గారికి వినతిపత్రం అందజేసి న జర్పుల సాయికుమార్ నాయక్ కుటుంబ సభ్యులు ఈకార్యక్రమంలో బండాలేమూరు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శ్రీనివాస్ శర్మకు తపస్ సన్మానం



**మెదక్ టౌన్ వెలుతురు ఆగస్టు 18:**

కళా వాచస్పతి పురస్కారం పొందిన సందర్భంగా ప్రముఖ వ్యాఖ్యాత, ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీ వైద్య శ్రీనివాస్ శర్మ ను ఘనంగా సన్మానించిన తపస్ మెదక్ జిల్లా . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం, జిల్లా ప్రధాన కార్యదర్శి జాల సిద్ధు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు గడీల మధవరెడ్డి, బండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# శంకర్పల్లి బస్టాండ్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి

- **ఆచూకీ కోసం పోలీసుల అన్వేషణ**



**శంకర్పల్లి, వెలుతురు ఆగస్టు 18:**

స్థానిక బస్టాండ్ ప్రవేశ ద్వారం వద్ద గల కొబ్బరి బొండాల దుకాణం పక్కన ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి (వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు) మృతి చెందాడు. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం.. సోమవారం (ఆగస్టు 17) రాత్రి అందాజగా 11 గంటల సమయంలో ఈ ఘటన వెలుగుచూసింది.మృతుడి శరీరంపై నీలిరంగు సెక్యూరిటీ గార్డ్ దుస్తులు ఉన్నాయి. మరణించే సమయానికి అతను మద్యం సేవించి ఉన్నట్లు తెలుస్తోంది. అతని నడుము భాగంలో చిన్న చిన్న రాపిడి గాయాలు (అబ్రేషన్స్) ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. శంకర్పల్లి పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి వివరాలు, ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. ప్రస్తుతం మృతదేహాన్ని గుర్తింపు నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నందు భద్రపరిచారు.ఈ వ్యక్తికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే శంకర్పల్లి పోలీసులను సంప్రదించాలని అధికారులు కోరుతున్నారు.

# ఓయూలో ఘనంగా బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

- **తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని సాధించడమే సర్దార్ సర్వాయి పాపన్నకు అసలైన నివాళి.**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ వెల్లడి**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ సుమారు 350 సంవత్సరాల క్రితమే సామాజిక అసమానతలు దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ప్రజలను దోపిడీ చేస్తున్న ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా సబ్బండ కులాలతో కలిసి



పోరాడారని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ లందరూ పార్టీలకతీతంగా ఐక్యంగా ఉండి తమ ఓట్లు తమ వారికి వేసుకుని రాజ్యాధికారం కోసం కృషి చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రిని చేసుకున్నప్పుడే సర్దార్ సర్వాయి పాపన్నకు అసలైన నివాళి అని లింగం గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ పొన్నం ముత్యం, కొమ్మన బోయిన సైదులు,రవి కిరణ్, కాంపాటి వెంకట్,అంబేద్కర్,సంజయ్,చేర్యాల వంశీ రమేష్,శ్రవణ్, రవి, విగ్నేష్,రాజేష్, రఘు, శిరీష్, శ్రీకాంత్, శివ, రాంబాబు, లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నా

# జనగణనలో బీసీలను లెక్కించకుండా మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

- **బిజెపి బీసీ వ్యతిరేక వైఖరి బయట పడింది.**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

రెండవ దఫా జరిగే జన గణనలో బీసీ కులాలను లెక్కిస్తామని పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించి, ప్రస్తుతం బీసీల ఊసే లేకుండా దేశంలోని 80 కోట్ల మంది బీసీలను బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి 2025 తేదీనాడు ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈసారి జరిగే జాతీ జన గణనలో బీసీ కులగణనను చేపడతామని నిర్ణయించి, ఆగస్టు 14 తేదీన కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో 40 ప్రశ్నలు విడుదల చేసిందని, అందులో మీరు ఎస్సీ నా ఎస్టీ నా అడిగారు గానీ ఓబీసీనా? అని



అందులో ఏ కులం అని అడగలేదని, ఓబీసీ జాబితా ప్రకటించకుండా, ప్రతి కులానికి ఒక యూనిక్ నెంబర్ కేటాయించకుండా బీసీ కులాల లెక్కలు ఏ విధంగా తీస్తుందో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి బీసీల వ్యతిరేక వైఖరి బయట పడిందన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.. 376వ జయంతి వేడుకలు

- **తెలంగాణ విప్లవ వీరుడి జయంతి.. పాపన్న గౌడ్‌కు గుండాల ఘన సత్కారం!**

**గుండాల ఆగస్టు 18 ( వెలుతురు):**

తెలంగాణ విప్లవ వీరుడు, బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను గుండాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని పలువురు కొనియాడారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులు పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన పాపన్న గౌడ్ చరిత్రను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన సేవలు, పోరాట స్ఫూర్తి తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో



సుధగాని రామచంద్రయ్య, పొడిచెట్టి వెంకన్న, కొమ్మాయిపల్లి బాలరాజ్, ఏలికట్టి సోమయ్య, గిరకత్తుల శ్రీనివాస్, బుసిగంప పరశురాములు, అంబటి సోమయ్య, దంతూరి మల్లయ్య, ఒలంధాస్ ప్రభాకర్, చంద్రగిరి వెంకన్న, గంగాపురం ఉప సర్పంచ్ ఎలికట్టి మల్లయ్య, ఏలికట్టి చిన్న మల్లయ్య, చంద్రగిరి అంజయ్య, ఎలికట్టి ముత్తయ్య, గుండాల ఉప సర్పంచ్ ఆవుల సాయిప్రసాద్, గుండాల గ్రామ శాఖ అధ్యక్షుడు కొడపర్తి భాస్కర్, సింగిల్ విండో డైరెక్టర్ దూదిగాని నాగరాజు పాల్గొన్నారు.

# పాపన్న సేవలను కొనియాడిన బూర మల్సూర్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా, వెలుతురు ఆగస్టు 18:**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో గొప్ప యోధుడని, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానాయకుడని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ రాష్ట్ర జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్ పేర్కొన్నారు.పాపన్న జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బూర మల్సూర్ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గోల్కొండ కోటను సుమారు ఏడున్నర నెలల పాటు పరిపాలించి తన పరాక్రమాన్ని చాటారని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన పాపన్న గౌడ్, కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం కూడా ఉద్యమాలు చేపట్టారని అన్నారు. కులవృత్తిదారులు గౌరవంగా జీవించాలనే లక్ష్యంతో ఆయన నాడు ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని పేర్కొన్నారు. పాపన్న



గౌడ్ ఆశయాలను నేటి తరానికి అందించా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అంబాల బూర మల్సూర్ గౌడ్ అన్నారు. ఆయన జీవితం సామాజిక సమాన త్వానికి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో వేముల కొండల గౌడ్, వేముల పాల్గొన్నారు . ఈ సందర్భంగా తెలియజేశారు.

# భర్త వేధింపులతో భార్య బలవన్మరణం

శంకర్పల్లి, వెలుతురు ఆగస్టు 18 : భర్త అదనపు సంబంధం, మానసిక వేధింపులు భరించలేక ఓ గృహిణి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా పూడూరుకు చెందిన ప్రశాంతి (36)కి, షాద్‌నగర్ ఎంకేపల్లికి చెందిన శ్రవణ్ కుమార్‌తో 18 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అంతా సజావుగానే సాగుతుందనుకున్న క్రమంలో, గత ఆరు నెలలుగా శ్రవణ్ కుమార్ వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయమై ప్రశాంతి తన భర్తను నిలదీయడంతో, ఆమెపై భర్త తీవ్రస్థాయిలో వేధింపులకు గురిచేయడం ప్రారంభించాడు. భర్త వేధింపులు రోజురోజుకూ మితిమీరడంతో భరించలేని ప్రశాంతి, ఈ నెల 11వ తేదీన శంకర్పల్లిలో ని భవానీ నగర్‌లో నివాసముంటున్న తన తల్లి గారి అద్దె ఇంటికి వచ్చేసింది. మనస్తాపంతో ఒంటరిగా ఉంటున్న ఆమె, సోమవారం (ఆగస్టు 17న) ఇంట్లో ఎవరూ లేని బెడ్‌రూమ్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్ప డింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శంకర్పల్లి పోలీసులునిమిత్తం ఆసుపత్రికి . ఈ ఘటనపై పోలీసులు పూర్తిస్థాయి దర్యాప్తు జరుపుతున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 18:**

ఔరంగజేబును ఎదిరించిన వీరుడు, గోల్కొండను ఏలిన ధీరుడు, బహుజన చైతన్యానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా కరీంనగర్ నగరంలోని 15వ డివిజన్ చింతకుంటలో గల ఆయన విగ్రహానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలకు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి యువతకు తెలియజేయడంతో పాటు, సమాజం



లో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేయర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ విప్పల సాయిజ్యోతి, 14వ డివిజన్ కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, మాజీ ఎంపీటీసీ గుంజేటి శివకుమార్, కల్లు గీత సహకార సంఘం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.

# ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం అందజేత

**యాచారం వెలుతురు ఆగస్టు18:**

యాచారం మండల పరిధిలోని కేసి తండా గ్రామంలో గ్రామ సమస్యలే ప్రధానంగా గ్రామాన్నిఅభివృద్ధి చేసే పద్ధతిలో సర్పంచ్ ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మాల్ రంగారెడ్డికి నాయొక్క నమ స్కారం నేను అనగా జరుపూల రమేష్ నాయక్ కేసి తండా గ్రామపంచాయతీ గిరిజన తండాల కు అభివృద్ధి కోసం ఎమ్మెల్యేకి లెటర్ ఇచ్చామన్నారు ఎమ్మెల్యే ప్రతి ఒక్కపని చేస్తానని మాట ఇవ్వడం జరిగింది లేనిచో మళ్లీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి రావాలని కూడా చెప్పడం జరిగింది కాబట్టి కేసీతండ గ్రామప్రజలు దృష్టిలో పెట్టుకొని అందరి ముందర ఈలెటర్ ఇవ్వడం జరిగిం దిఇవ్వని ఎడల గ్రామప్రజలే సమాధానం ఇవ్వాలి.విద్యుత్ శాఖసంబంధించిన అధికారులకు మరమ్మత్తుల గురించి ఇవ్వడం జరిగింది లెటర్ ప్యాడ్ డ్రైనేజీ సంబం ధించిన సిసి రోడ్లుఎస్ టి సప్లైన్



గిరిజన తండాలు అభివృద్ధికి మారుమూల గ్రామపంచాయతీ కాబట్టి అభివృద్ధి కోసం డ బ్బులు రానీయెడల ఇది బాధాకరమైన విషయం లెటర్ ఇచ్చారు ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# "రెవిన్యూ మంత్రి ఇప్పుడు దోపిడీ మంత్రి



- 22ఏ పేరుతో ఆర్టికల్ 300ఏ ఆస్తి హక్కుపై దాడి
- 22ఏ సెక్షన్‌ను 'కలెక్షన్ సెక్షన్'గా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం"
- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

రేవంత్ పాలనలో రెవిన్యూ మంత్రి కాస్తా దోపిడీ మంత్రి గా, 22ఏ సెక్షన్ 'కలెక్షన్ సెక్షన్'గా మారిందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. 22ఏ జాబితాను అస్త్రంగా ఉపయోగించి వేల కోట్ల రూపాయల స్కామ్‌కు ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రులే స్కెచ్ గీశారని ఆరోపిస్తూ సమగ్ర విచారణకు డిమాండ్ చేశారు.

### క్షమాపణ సరే.. బాధ్యులెవరు?

ప్రైవేటు భూములను 22ఏలో చేర్చడం అధికారుల తప్పిదమేనని, వాటిని సరిచేస్తామని, బాధితులకు క్షమాపణలు చెబుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 2026 ఆగస్టు 17న ప్రకటించారని ఏలేటి గుర్తుచేశారు.750 ఫిర్యాదులు అందాయని, కొన్ని ప్రాంతాల్లో అధికారుల తప్పిదాలను గుర్తించామని, కోర్టు ఆదేశాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో సమస్య ఏర్పడిందని మంత్రి అంగీకరించారన్నారు.తప్పులకు బాధ్యులెవరు? వారిపై తీసుకున్న చర్యలేంటి? రాజకీయంగా లబ్ధి పొందినవారెవరు? అని ప్రశ్నించారు.ఎవరో చేసిన తప్పుకు తమ పార్టీ నేత ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేశారని గుర్తుచేస్తూ, మరి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేస్తారా అని నిలదీశారు.ఈ వ్యవహారానికి బాధ్యులైన అధికారులపై బీఎన్ఎస్ సెక్షన్లు 198, 201తోపాటు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లు 7, 13 కింద కేసులు నమోదు చేసే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. అక్రమాలకు సహకరించిన అధికారులపై కేసులు పెట్టే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిలదీశారు. గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లోనే సుమారు రూ.లక్ష కోట్ల విలువైన ప్రైవేటు ఆస్తులు నిషేధిత జాబితాలోకి వెళ్లాయంటే అవినీతి స్కెచ్ ఎంత పకడ్బందీగా ఉందో అర్ధమవుతోందన్నారు. "భూభారతిని భూ దోపిడీగా.. రెవెన్యూ శాఖను రాబరీ శాఖగా.. 22ఏ సెక్షన్‌ను కలెక్షన్ సెక్షన్‌గా మార్చారు" అని మండిపడ్డారు.

### కోటి ఎకరాలపై ఆంక్షలు——ఆర్టికల్ 300A ఉల్లంఘన

జిల్లాలవారీ 22ఏ, పార్ట్-బీ జాబితాల్లో ప్రభుత్వంతో సంబంధం లేని, ఎలాంటి వివాదాలు లేని ప్రైవేటు పట్టా భూములను కూడా ఇష్టానుసారంగా చేర్చారని ఏలేటి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో చేరినట్లు అనుమానాలు ఉన్నాయన్నారు.ఆస్తి హక్కు ప్రాథమిక హక్కు కాకపోయినా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 300A ప్రకారం అది రాజ్యాంగబద్ధమైన హక్కు అని స్పష్టం చేశారు. చట్టబద్ధమైన అధికారం, నిర్దిష్ట న్యాయప్రక్రియ లేకుండా ఏ వ్యక్తినీ తన ఆస్తి నుంచి దూరం చేయరాదన్నారు.రైతులకు నోటీసులు ఇవ్వకుండా, విచారణ జరపకుండా, వారి అభిప్రాయాలు తీసుకోకుండా పట్టా భూములను 22ఏలో చేర్చడం Right to Propertyపై ప్రత్యక్ష దాడి అని విమర్శించారు.

### శ్వేతపత్రం అంటే భయమెందుకు?

బీఆర్ఎస్ హయాంలో 22ఏలో ఎన్ని ఎకరాలు ఉన్నాయి? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎంతకు పెరిగాయి? ఎందుకు పెరిగాయి? అనే వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేఎల్పీ ఆరు రోజుల క్రితమే డిమాండ్ చేసిందని ఏలేటి తెలిపారు.బీజేఎల్పీ ప్రశ్నించిన తర్వాత తప్పులను అంగీకరించిన మంత్రి.. శ్వేతపత్రం మాత్రం ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు.

### ముందు 22ఏలో పెట్టడం.. పర్సంటేజ్ వచ్చాక తొలగించడం

నిషేధిత భూముల సమస్యను పరిష్కరిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక అదే సమస్యను సెటిల్‌మెంట్లు, దందాలకు ఉపయోగిస్తోందని ఏలేటి ఆరోపించారు.కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టడం, సెటిల్‌మెంట్ పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేయడం, డబ్బులు ముట్టిన తర్వాత సర్వే నంబర్లను తొలగించడం 'కాంగ్రెస్ మార్క్ భూదందా' అని విమర్శించారు.ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న విలువైన భూములను 22ఏలో చేర్చి, కాంగ్రెస్ ముఖ్య నేతల బినామీలు యజమానుల వద్దకు వెళ్లి కారుచౌకగా బేరాలు కుదుర్చుకుంటున్నారని ఆరోపించారు. తాము కొనుగోలు చేస్తే ప్రభుత్వ పెద్దల అండతో 22ఏ నుంచి తొలగిస్తామని చెబుతున్నారన్నారు."ముందు పట్టా భూమిని 22ఏలో పెట్టడం.. పర్సంటేజ్ ముట్టాక బయటకు తీయడం——ఇదే కాంగ్రెస్ భూ పరిపాలన" అని మండిపడ్డారు. వేల కోట్ల ఈ దందా వెనుక రెవెన్యూ మంత్రి పొంగులేటి, సీఎం సోదరుడు కొండల్ రెడ్డి ఉన్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

### రూ.15 వేల కోట్లు

"ఫీనిక్స్ నుంచి పొంగులేటి కంపెనీలకు రూ.15 వేల కోట్ల ఆస్తుల బదలాయింపు" ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

ఫీనిక్స్ కంపెనీ నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్, నోవా తదితర కంపెనీలకు సుమారు రూ.15 వేల కోట్ల విలువైన భూములు, ఆస్తులు బదిలీ అయ్యాయని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ నుంచి బదిలీ అయిన భూములు కూడా పొంగులేటి సంబంధిత కంపెనీలకు చేరాయని పేర్కొన్నారు.

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని 7 ఎకరాల, సుమారు రూ.1,200 కోట్ల విలువైన భూమి ఫీనిక్స్ స్పేసెస్ కంపెనీ నుంచి రాఘవ, నోవా కంపెనీలకు బదిలీ అయిందన్నారు.

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని రాఘవ సింక్, ఫీనిక్స్ ఎంబసీ టెక్ జోన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన ఆస్తులు కూడా ఈ బదిలీల్లో భాగమని ఆరోపించారు. కోకాపేటలోని 61 అంతస్తుల కమర్షియల్ కాంప్లెక్స్ పొంగులేటి సంబంధిత కంపెనీలకు చేరిందన్నారు. హైటెక్ సిటీలోని 12 ఎకరాల్లో నిర్మిస్తున్న కమర్షియల్ టవర్లను రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు బదిలీ చేశారని పేర్కొన్నారు. శ్రీశైలం హైవే సమీపంలోని కందుకూరు ప్రాంతంలో 400 ఎకరాల భూమికి జోన్ కన్వర్షన్ చేసి, అందుకు ప్రతిఫలంగా 30 శాతం వాటాతోపాటు ఆ భూమిని కూడా తీసుకున్నారని ఆరోపించారు. గాజులరామారంలో మరో 30 ఎకరాలు పొంగులేటి సంబంధిత కంపెనీలకు చేరాయని పేర్కొన్నారు. ఫీనిక్స్ టెక్ జోన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు బీపీ నంబర్ 100/2024 కింద 18-02-2025న తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ నుంచి రెసిడెన్షియల్ బిల్డింగ్ నిర్మాణం కోసం భూమిని కేటాయించారని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. మరుసటి రోజే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌తో బిల్డింగ్ నిర్మాణ ఒప్పందం చేసుకోవడం వెనుక ఉన్న మతలబేంటని ప్రశ్నించారు. "ఫీనిక్స్ నుంచి పొంగులేటి కంపెనీలకు రూ.15 వేల కోట్ల ఆస్తులు ఎలా బదిలీ అయ్యాయి? ఈ భారీ లావాదేవీల వెనుక ఉన్న మతలబేంటి? ప్రభుత్వం వెంటనే పూర్తి వివరాలను బయటపెట్టి సమగ్ర విచారణ జరిపించాలి" అని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

### కాంగ్రెస్—బీఆర్ఎస్ చీకటి ఒప్పందం

బీఆర్ఎస్ హయాంలో కల్వకుంట్ల కుటుంబ బినామీగా వ్యవహరించిందనే ఆరోపణలు ఎదుర్కొన్న ఫీనిక్స్ కంపెనీ నుంచి పొంగులేటి కుటుంబ కంపెనీకి రూ.15 వేల కోట్ల ఆస్తులు బదిలీ కావడం కాంగ్రెస్—బీఆర్ఎస్ ఉమ్మడి దోపిడీకి అద్దం పడుతోందని ఏలేటి ఆరోపించారు.కేటీఆర్, హరీశ్‌రావు ఈ దోపిడీపై ఎందుకు మాట్లాడటం లేదని, ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 32 నెలలు దాటినా కేసీఆర్ హయాంలోని అక్రమాలు, అవినీతిపై చర్యలు తీసుకోకపోవడానికి.. ఆనాటి దోపిడీలో కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు వాటా దక్కడమే కారణమన్నారు. గత దోపిడీ సొమ్ము వాటాల పంపిణీలో భాగంగానే ఈ ఆస్తుల బదిలీ జరిగిందని ఆరోపించారు.తనకు భాగస్వామ్యం లేదని నిరూపించుకోవాలంటే సీఎం వెంటనే లోకాయుక్త విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ వేల కోట్ల దోపిడీలో ప్రధాన వాటాదారు, కాంగ్రెస్—బీఆర్ఎస్ loot సూత్రధారి, పాత్రధారి సీఎం రేవంత్ రెడ్డేనని భావించాల్సి వస్తుందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.22A , భూదోపిడి వ్యవహారాన్ని బీజేపీ ప్రజల్లోకి తీసుకెళ్తుందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే ఈడీ, సీబీఐ వరకు వెళ్లేందుకు కూడా వెనకాడబోమని తెలిపారు.

# చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు గారితో కమిటీ సభ్యుల అత్యున్నత స్థాయి భేటీ..

- ఉద్యమకారుల వర్గీకరణ ముసాయిదా మరియు సంక్షేమ విధివిధానాలపై కీలక సమీక్ష

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18, 2026:**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ (G.O.Rt.No.679) గౌరవ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు (కేకే) గారి నివాసంలో కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నేడు అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కీలక భేటీలో గౌరవ రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీ మోతె శోభన్ రెడ్డి, మరియు మాజీ ఎమ్మెల్సీ శ్రీ ఎస్. రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల అమరదీపం వేదికగా 16 రోజుల పాటు 13,000 మందికి పైగా ఉద్యమకారులు, ప్రజాసంఘాలు, వివిధ జేఏసీలతో నిర్వహించిన విస్తృత సంప్రదింపుల ద్వారా సేకరించిన అభిప్రాయాలు, విజ్ఞప్తుల ఆధారంగా రూపొందించిన "చర్చలపై ఒక ముసాయిదా నోట్" పై ఈ సమావేశంలో క్షుణ్ణంగా చర్చించారు.



### ఉద్యమకారుల వర్గీకరణ (కేటగిరీల విభజన) ముసాయిదా పరిశీలన:

సేకరించిన క్షేత్రస్థాయి సమాచారం ప్రకారం ఉద్యమకారులను క్రింది గ్రూపులుగా గుర్తించే విధానాన్ని కమిటీ ప్రాథమికంగా పరిశీలించింది:

**మొదటి కేటగిరీ (అమరుల కుటుంబాలు):**
ఉద్యమ క్రమంలో అమరులైన వారు (సుమారు 1400 మంది వరకు సమాచారం ఉండగా, గతంలో కొందరికి మాత్రమే సహాయం అందింది). మిగిలిన అర్హులైన అమరుల కుటుంబాలను గుర్తించి పూర్తి న్యాయం చేయడం.

**రెండవ కేటగిరీ (గాయపడిన ఉద్యమకారులు):**
పోలీసు కాల్పుల్లో, లాఠీచార్జీల్లో శాశ్వత అంగవైకల్యం పొందిన వారు మరియు ఆత్మహత్యాయత్నాల్లో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులు.

**మూడవ కేటగిరీ (జైలు జీవితం గడిపిన వారు):**
తొలిదశ (1969), మలిదశ ఉద్యమాల్లో ప్రివెంటివ్ కస్టడీ, రిమాండ్, తీవ్ర జైలు శిక్షలు అనుభవించిన విద్యార్థులు, ఉద్యమకారులు.

**నాల్గవ కేటగిరీ (కేసులు నమోదైన వారు):**
నాటి ఉద్యమ సమయంలో క్రిమినల్ కేసులు, బెయిలబుల్/నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు ఎదుర్కొన్న శ్రేణులు.

**ప్రత్యేక కేటగిరీలు (సంస్థాగత & క్రియాశీలక శ్రేణులు):**

కేసులు కానప్పటికీ.. ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలకంగా పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా ఉద్యమకారులు, ధూమ్-ధామ్ కళాకారులు మరియు వివిధ సంస్థల సభ్యులు.

**ఉద్యమకారుల ఆకాంక్షలు —— సంక్షేమ అభ్యర్థనలు:**

సత్కారం – సహాయం – సహకారం: ఉద్యమకారులకు ఈ మూడు విధానాల్లో గౌరవం దక్కాలని కమిటీ స్పష్టం చేసింది.

### గుర్తింపు కార్డులు & గౌరవ ప్రదానం:

ఉద్యోగులు మరియు వసతి కలిగిన వారు కేవలం 'గుర్తింపు కార్డు / ప్రశంసా పత్రం' ఆశిస్తుండగా.. నిరుపేద, నిరుద్యోగ యువత 250 గజాల ఇంటి స్థలం, నిర్మాణానికి ఆర్థిక సాయం, పెన్షన్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, పిల్లలకు ఉచిత విద్య, స్వయం ఉపాధి రుణాలు కోరుతున్నారు.

### చట్టబద్ధత & కార్పొరేషన్:

జార్ఖండ్, ఉత్తరాఖండ్ తరహాలో సంక్షేమ పథకాలకు పూర్తి చట్టబద్ధత కల్పించడంతో పాటు శాశ్వత కమిషన్ లేదా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు.

### కమిటీ తక్షణ కార్యాచరణ నిర్ణయాలు:

సమీక్ష అనంతరం చైర్మన్ కేకే గారు మరియు కమిటీ సభ్యులు తదుపరి చేపట్టవలసిన చర్యలను ఖరారు చేశారు .. ఉద్యమకారులు దరఖాస్తు చేసుకోవడానికి త్వరలోనే అధికారిక వెబ్‌సైట్ / పోర్టల్ ద్వారా అవకాశం కల్పించడం. . పారదర్శకమైన ఆన్‌లైన్ దరఖాస్తు నమూనాను సిద్ధం చేయడం. శాసనసభ్యులు (MLAs), శాసనమండలి సభ్యులతో (MLCs) విస్తృత స్థాయి చర్చలు జరపడం. మిగిలి ఉన్న ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులతో సంభాషణలు పూర్తి చేయడం. ఇప్పటివరకు జరిగిన అన్ని చర్చల సమగ్ర నివేదికను, మినిట్స్‌ను రూపొందించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారికి సమర్పించడం. మీడియా సెల్, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ. అన్ని ప్రముఖ దినపత్రికలు, న్యూస్ ఛానళ్లు మరియు డిజిటల్ మీడియా మాధ్యమాలలో ప్రచురణ/ప్రసారం కొరకు.

# ఉద్యోగుల సమస్యలపై టీఎన్‌జీఓస్ కేంద్ర కార్యవర్గ సమావేశంలో గళం వినిపించిన బి. రవి ప్రకాష్

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18: హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్‌జీఓస్ కేంద్ర కార్యాలయంలో టీఎన్‌జీఓస్ కేంద్ర కార్యవర్గ సమావేశం టీఎన్‌జీఓస్ కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముజీబ్ హుస్సెనీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో టీఎన్‌జీఓస్ మేడ్చల్—మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు, టీజీఈజేఏసీ చైర్మన్ శ్రీ బి. రవి ప్రకాష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేడ్చల్—మల్కాజ్‌గిరి జిల్లా ఉద్యోగుల తరఫున పలు ముఖ్యమైన సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి, ఉద్యోగుల హక్కులు, సంక్షేమం ప్రయోజనాల పరిరక్షణకు తన గళాన్ని వినిపించారు. సమావేశంలో ప్రధానంగా ★పీఆర్‌సీ , ఈహెచ్ఎస్ ★తో పాటు ఉద్యోగులకు సంబంధించిన వివిధ సర్వీస్, సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు.మరియు, సూర్యాపేట జిల్లా టీఎన్‌జీఓస్ అధ్యక్షులు స్వర్గీయ శ్రీ జానీ మియా అకాల మరణం పట్ల సమావేశం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఆయన సేవలను స్మరించుకుంటూ, కుటుంబ సభ్యులు, సహచరులు, మిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.





# సర్పంచుల సమస్యలపై విస్తృతంగా చర్చ

- పెండింగ్ నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం డిమాండ్


**రంగారెడ్డి జిల్లా, వెలుతురు ఆగస్టు 18 ;**
పనామ కమాన్ వద్ద తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సర్పంచులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, పంచాయతీలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ నిధులు, గ్రామాల అభివృద్ధి, సర్పంచుల హక్కులు, వారి రక్షణ తదితర అంశాలపై సర్పంచులు విస్తృతంగా చర్చించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సర్పంచుల పాత్ర కీలకమని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. పంచాయతీల అభివృద్ధి పనులు ముందుకు సాగేందుకు ప్రభుత్వం వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజా ప్రతినిధులుగా విధులు నిర్వహిస్తున్న సర్పంచులకు ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలని కోరారు. అలాగే సర్పంచుల హక్కుల ను పరిరక్షించడంతో పాటు గ్రామ పంచాయతీలకు అవసరమైన నిధులు, అధికారాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల సర్పంచుల సంఘం ప్రతినిధులు పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలను వెల్లడించారు. అని తెలియజేశారు.

**మునుగోడు వెలుతురు ఆగస్టు 18:**

**మంగళవారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి ఉత్సవాలు మునుగోడు అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించిన గౌడ సంఘం నాయకులు**



**పాల్గొన్న నాయకులు ఈదుల కంటి కైలాష్ గౌడ్, సురిగి నర్సింహా గౌడ్, జాజుల స్వామి గౌడ్ పాల్గొన్నారు.**



# ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

- అంతర్రాష్ట్ర జల వివాదాలపై పటిష్ట వాదనకు సమగ్ర కార్యాచరణ
- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 18:**

ఆకాశం వైపు ఆశగా చూడటం ఒక్కటే జల నిర్వహణ కాదు... ఆనకట్టలో ఎంత నీరుంది, అందులో నిజంగా వినియోగించగలిగేది ఎంత, తాగునీటికి ఎంత కాపాడాలి, నిలువునా ఉన్న పంటకు ఎంత అందించగలం అన్న ప్రతి లెక్కలో శాస్త్రీయత, వాస్తవికత ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన వర్షాకాలంపై అనిశ్చితి కొనసాగుతున్నందున "తాగునీటి భద్రతకు తొలి ప్రాధాన్యం... అదే సమయంలో అందుబాటులో ఉన్న నీటితో ఖరీఫ్ పంటలకు గరిష్ఠ రక్షణ" అనే సూత్రంతో ముందుకు సాగాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.మంగళవారం జలసౌధలో రాష్ట్రంలోని జలాశయాల నీటిమట్టాలు, ప్రవాహాలు, మిగిలిన ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి అవకాశాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో భారీగా వర్షాలు కురుస్తాయని, ఎగువ నుంచి పెద్దఎత్తున వరదలు వస్తాయని ముందుగానే ఊహించుకొని నీటి నిర్వహణ ప్రణాళికలు రూపొందించడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం చేతిలో ఉన్న నీరే ప్రామాణికం కావాలి... నమ్మదగిన ప్రవాహాలే అంచనాలకు ఆధారం కావాలి... వర్షపాతంపై శాస్త్రీయ విశ్లేషణే నిర్ణయాలకు దిక్సూచి కావాలి అని స్పష్టం చేశారు."మన విధానం సమతుల్యంగా, వివేకవంతంగా ఉండాలి. ప్రజల తాగునీటి అవసరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకూడదు. అదే సమయంలో తాగునీటి అవసరాలకు మించి అందుబాటులో ఉన్న నీరు జలాశయాల్లో ఉన్నప్పుడు పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఉండకూడదు. ప్రతి నీటి విడుదల నిర్ణయం వాస్తవంగా వినియోగించగల నిల్వలు, నమ్మదగిన ప్రవాహాలు, వాస్తవిక వర్షపాత అంచనాల ఆధారంగానే జరగాలి" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.కృష్ణా పరీవాహక ప్రాంతంలోని ప్రధాన జలాశయాల్లో మొత్తం 973.68 టీఎంసీల సామర్థ్యానికి గాను 746.12 టీఎంసీల నీరు ఉండి, 76.63 శాతం నిల్వలు నమోదయ్యాయని సమీక్షలో వెల్లడైంది. గోదావరి బేసిన్‌లో 306.20 టీఎంసీల సామర్థ్యానికి 208.38 టీఎంసీలు, అంటే 68.1 శాతం నీరు అందుబాటులో ఉందని అధికారులు వివరించారు.కృష్ణా నదిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం సుమారు 164 టీఎంసీల నీటి నిల్వ ఉందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు స్థూల సామర్థ్యం సుమారు 312 టీఎంసీలు కాగా, ఇంకా దాదాపు 47 శాతం మేర వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.4 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాలను అత్యంత జాగ్రత్తగా అంచనా వేయాలని మంత్రి సూచించారు.అయితే జలాశయాల్లో కనిపించే స్థూల నిల్వ శాతాలను మాత్రమే చూపించి పరిస్థితి ఎంతో ఆశాజనకంగా ఉందన్న భావన కలిగించవద్దని అధికారులను మంత్రి హెచ్చరించారు. స్థూల సామర్థ్యం ఎంత? లైవ్ స్టోరేజ్ ఎంత? వాస్తవంగా వినియోగించగల నీరు ఎంత? ఇప్పటికే కేటాయించిన అవసరాలు ఎంత? వాటన్నింటినీ మినహాయించిన తర్వాత సాగునీటికి మిగిలేది ఎంత? అన్న వివరాలు ప్రతి నివేదికలో స్పష్టంగా ఉండాలని ఆదేశించారు. 2025, 2026 సంవత్సరాల నిల్వలు, ప్రవాహాలను తులనాత్మకంగా అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.మిగిలిన ఖరీఫ్ కాలంలో ప్రభుత్వం ముందున్న లక్ష్యం స్పష్టమని మంత్రి పేర్కొన్నారు. నమ్మదగిన ప్రతి నీటి వనరును సద్వినియోగం చేసుకొని నిలువునా ఉన్న పంటలను కాపాడాలని, ప్రవాహాలపై అనిశ్చితి ఉన్న జలాశయాల్లో నీటిని జాగ్రత్తగా సంరక్షించాలని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు పారదర్శకంగా తెలియజేయాలని ఆదేశించారు.వైరా రిజర్వాయర్ పరిస్థితిని ప్రత్యేకంగా సమీక్షించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, గోదావరి జలాలతో తిరిగి నింపుకునే అవకాశం ఉన్నప్పుడు సాగునీటి విడుదలలో జాప్యం ఎందుకు జరుగుతోందని అధికారులను ప్రశ్నించారు. సహజ ప్రవాహాలపై మాత్రమే ఆధారపడే జలాశయాల్లో నీటిని పొదుపుగా వినియోగించడం అవసరమేనని, కానీ నమ్మదగిన ప్రత్యామ్నాయ వనరుల నుంచి తిరిగి నింపుకునే అవకాశం ఉన్న చోట సాగునీటిని అనవసరంగా నిలిపివేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు.దేవాదుల, నిజాంసాగర్, స్వర్ణ, సదర్మట్ ఆనకట్ట, రామడుగు, బుగ్గలవాగు, రామప్పల్లి, పాలెంవాగు, గౌరవవరం, పోచారం, రాజీవ్ సాగర్, నెలవాయి, వట్టివాగు, నల్లవాగు, పాల్వాయి పురుషోత్తంరావు (ఎర్రవాగు), చెల్మెలవాగు (ఎన్టీఆర్ సాగర్) ప్రాజెక్టుల పరిధిలో అందుబాటులో ఉన్న నీటి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, సాగునీటి విడుదలకు అవకాశం ఉన్నచోట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూసీ జలాలను కూడా సమర్థంగా వినియోగించి రైతులకు ప్రయోజనం చేకూర్చాలని సూచించారు.శ్రీరాం సాగర్ ప్రాజెక్టు పరిధిలో సాగునీటి ప్రణాళికలు జలాశయంలోని వాస్తవ నిల్వలు, వస్తున్న ప్రవాహాలకు అనుగుణంగానే ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నిజాంసాగర్, లోయర్ మానేరు డ్యామ్, సింగూరు సహా గోదావరి బేసిన్‌లోని ఇతర ప్రధాన జలాశయాల పరిస్థితిని కూడా సమగ్రంగా సమీక్షించారు.సింగూరు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డ్యామ్‌కు అవసరమైన మరమ్మతులు, పటిష్టీకరణ పనులను వేగవంతం చేయాలని, తాజా నీటి నిల్వలను మరోసారి ధ్రువీకరించి సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇంజినీర్లకు సూచించారు.శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. ఇన్‌లెట్, అవుట్‌లెట్ రెండు వైపుల నుంచి తవ్వకం కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు. భౌగోళికంగా అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో ఇంజినీర్లు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, భద్రత విషయంలో ఎక్కడా రాజీపడకుండా పనుల వేగాన్ని పెంచాలని మంత్రి ఆదేశించారు.జలవనరులకు సంబంధించిన అన్ని సాంకేతిక అధ్యయనాల్లో కేంద్ర జల సంఘం (CWC), భారత వాతావరణ శాఖ (IMD) తాజా సమాచారాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కాలం చెల్లిన సమాచారంపై ఆధారపడకుండా నదుల క్రాస్ సెక్షన్లను తాజా పరిస్థితులకు అనుగుణంగా నవీకరించాలని సూచించారు.పోలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణలో ఏర్పడే అవకాశం ఉన్న ముంపు ప్రభావంపై అధ్యయనం చేస్తున్న ఐఐటీ నిపుణులతో త్వరితగతిన తదుపరి సంప్రదింపులు జరపాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ భూభాగంలో ఎంతమేర వరద ప్రభావం లేదా ముంపు ఏర్పడే అవకాశం ఉందన్న అంశంపై శాస్త్రీయమైన, తిరుగులేని సాంకేతిక ఆధారాలను సిద్ధం చేయాలని సూచించారు. అవసరమైన రక్షణ చర్యలను కేంద్రం నుంచి కోరేందుకు ఈ అధ్యయనం తెలంగాణకు బలమైన ఆధారంగా నిలవాలని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై కూడా మంత్రి విస్తృతంగా సమీక్షించారు. ట్రిబ్యునల్‌లో కొనసాగుతున్న విచారణలు, సుప్రీంకోర్టులోని కేసులు, కృష్ణా జలాల నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పరిధి తదితర అంశాలపై ఇంజినీరింగ్, న్యాయ విభాగాల అధికారులు సమన్వయంతో సంక్షిప్తమైనా సమగ్రమైన నోట్ సిద్ధం చేయాలని ఆదేశించారు."నీరు ప్రకృతి ఇచ్చే సంపద మాత్రమే కాదు... ప్రజల భవిష్యత్తుకు ప్రభుత్వం నిర్వహించాల్సిన బాధ్యత. తాగునీటిని కాపాడాలి... రైతు పంటను నిలబెట్టాలి... రేపటి అవసరాన్ని విస్మరించకుండా నేటి అవసరాన్ని తీర్చాలి. అందుకే ఈ సమయంలో ప్రతి టీఎంసీకి లెక్క ఉండాలి... ప్రతి విడుదలకు శాస్త్రీయ కారణం ఉండాలి... ప్రతి నిర్ణయంలో రైతు ప్రయోజనం, ప్రజల తాగునీటి భద్రత ప్రతిబింబించాలి" అన్న దిశలో అధికారులు పనిచేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (అడ్మినిస్ట్రేషన్) టి. శ్రీనివాస్, ఇంజినీర్-ఇన్-చీఫ్ (ఓ అండ్ ఎం, క్వాలిటీ కంట్రోల్) ఆర్. మధుసూదన్ రావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి కార్యాలయం నుండి హైదరాబాద్‌లోని జల సౌధలో మంగళవారం రాష్ట్ర జలాశయాల నీటిమట్టాలు, ఖరీఫ్ సాగునీటి అవకాశాలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటికి తొలి ప్రాధాన్యం ఇస్తూనే పంటలకు భరోసా కల్పించాలని, అందుబాటులోని వాస్తవ జల నిల్వల ఆధారంగానే నీటి విడుదల నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేత ప్రారంభించుకున్నాం..

- దాని ఆర్డర్ లో ప్రభుత్వం తరఫున సడలించే విధంగా ఉండాలని కోరుతున్న ..
- ముఖ్యమంత్రి గారు గీతా కార్మికుల సంక్షేమం పై వెంటనే ఇచ్చే వ్యక్తి
- గీతా కార్పొరేషన్ కు గతంలో మోపెడ్ లు ఇచ్చారు..
- మన పార్టీ శ్రీధర్ బాబు గారి నేతృత్వంలో ఉన్న మేనిఫెస్టో లో మోపెడ్ లు పెట్టడం జరిగింది..
- ఇచ్చిన హామీ మేరకు మోపెడ్ లు ఇవ్వాలని కోరుతున్న..

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సభ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ బహుజనులు చాలా సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న మన ఆకాంక్ష ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేత ప్రారంభించుకున్నాం..రేపటి భవిష్యత్ సమాజానికి స్ఫూర్తి కలిగే విధంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.బహుజనుల కోసం 376 సంవత్సరాల క్రితమే జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొఘల్ చక్రవర్తి ల మీద రాజ్యాధికారం సాధించారు..కొడితే గోల్కొండ కోటనే కొట్టాలని బహుజనులను ఏకం చేసి గోల్కొండ కోట ను ఏలిన ధీరుడు క్షేత్ర స్థాయిలో అన్ని బలహీనను సైన్యంగా ఏర్పాటు చేసుకొని అనేక కోటలు ఎలి చివర గోల్కొండ కోటను జయించారు..పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ముఖ్య మంత్రి గారు హుస్నాబాద్ నియోజకవర్గ సర్వాయిపేటకు వచ్చి సార్వా యిపేట లో పాపన్న గౌడ్ మెమోరియల్ ఏర్పాటు చేయాలనుకున్నాం.. అక్కడ కూడా విగ్రహం ఏర్పాటు అయింది.. కార్యక్రమాలు జరుగుతున్నాయి

**అక్కడ విగ్రహావిష్కరణ ప్రారంభించడం జరుగుతుంది**

మొన్ననే మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహావిష్కరణ..ఈరోజు బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ చేసుకోవడం జరిగింది.. ప్రజాస్వామ్యానికి ,సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ పెట్టింది పేరు సామాజిక స్పృహ కలిగిన వారి విగ్రహాలు పెట్టుకోవడం వల్ల సామాజికంగా అందరూ బాగుండాలని అప్పుడే తెలంగాణ రాష్ట్రం బాగుంటుంది.తెలంగాణ లో బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది... బీసీ కుల గణన చేయడం జరిగింది .గీతా కార్మికుల ఎక్స్ గ్రేషియా అంశం చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ఉప ముఖ్యమంత్రి గారి దృష్టి కి తీసుకెళ్ళాగానే అన్ని పెండింగ్ లేకుండా అన్ని క్లియర్ చేయడం జరిగింది..గీత కార్మికులకు వృత్తి పరంగా కాటమయ్య రక్షకవచాలు ఇవ్వడం జరిగింది..రాష్ట్ర వ్యాప్తంగా తాటి ఈత చెట్లు పెంచడానికి అటవీ శాఖ ఎక్సైజ్ శాఖ తో సమన్వయం చేసుకొని చెట్లు పెంచడం జరుగుతుంది .సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేసుకున్న సందర్భంగా అడుగుతున్న. కేంద్ర ప్రభుత్వం బీహార్ ఎన్నికల దృశ్య 1 నవంబర్ 2025 న జన గణన లో కుల గణన చేస్తామని ప్రకటించింది.తరువాత ఇళ్ల కు సంబంధించిన అంశాల్లో బీసీ ల అంశాలను చేర్చలేదు...మొన్న ఆగస్టు 15 న 40 ప్రశ్నలతో ప్రశపత్రాన్ని విడుదల చేసింది అందులో సబ్ క్యాస్ట్ అవసరం లేదు కనీసం ఓబీసీ అనే అంశం కూడా చేర్చలేదు. దానిని ప్రభుత్వం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం.. ఆనాడు రాహుల్ గాంధీ గారు చెప్పినట్టు జిత్నే ఆబాది ఉత్నే ఇసేదారి అని కుల గణన చేశాం.. గీతా కార్మికులు వృత్తి రక్షించుకోవడం తో పాటు మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధి పెంచే ప్రయత్నం జరుగుతుంది. విద్యా అవకాశాలు లెంచుకోవడంలో ముందుం డాలి పోటీ ప్రపంచంలో 95 శాతం మార్కులు వస్తే తప్ప ముందుం డలేం.. తల్లి దండ్రులు పిల్లలని మంచిగా చదివించాలి.మన అందరికీ ఆద ర్శ మూర్తి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి నివాళులు అర్పిస్తూ ఆయన స్ఫూర్తి బహుజనులు ఐక్యత కు అభివృద్ధికి ముందుండాలి..

# కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలను తరిమికొట్టాలి

- ఆ రెండు పార్టీలకు దేశభక్తి లేనేలేదు
- వందేమాతరం గీతాన్ని సోనియా, ఖర్గే అవమానించడమే నిదర్శనం
- దేశభక్తిపైనా కాంగ్రెస్ సెన్సార్ విధిస్తోందా?
- దేశం మారితే సరిపోదు... దేశం విలువలు, సంస్కృతి, వేల ఏళ్ల చరిత్ర తెలిసి ఉండాలి
- వందేమాతరం గీతమంటే అంత భయమెందుకు?
- ఎంఐఎం నేతల చెవుల్లో రక్తం కారేలా లక్షలాది మందితో సామూహిక వందేమాతరం ఆలపిస్తాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్
- కరీంనగర్ టవర్ సర్కిల్ లో కార్యకర్తలతో కలిసి జిలేబీ తిన్న కేంద్ర మంత్రి
- స్థానిక వ్యాపారులతో ముచ్చటించిన బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 18:**

వందేమాతరం గీతాన్ని అవమానిస్తున్న కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలను ఈ దేశం నుండి తరిమికొట్టాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆ రెండు పార్టీలకు దేశభక్తి లేనేలేదని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే తీరుపైనా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వందేమాతరం గీతాన్ని పూర్తిగా ఆలపించాలని పార్లమెంట్ లో చట్టం చేసిన తరువాత మధ్యలో ఆపేసి చట్టాన్ని ఉల్లంఘించారని ధ్వజమెత్తారు. ''ఇటలీ నుండి ఎల్లలు దాటి భారత్ కు వస్తే సరిపోదని, ఈ దేశ వేల ఏళ్ల చరిత్ర, పోరాటాలు, విలువలు, సంస్కృతి, సాంప్రదాయాలను కూడా తెలుసుకుని ఆచరిస్తేనే దేశభక్తి ఉన్నట్లు''అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈరోజు సాయంత్రం కరీంనగర్ టవర్ సర్కిల్ వద్దకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మీడియాతో మాట్లాడారు. హైలైట్స్...కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మామాజీ జిలేబీ సెంటర్ లో జిలేబీ తిన్నారు. అక్కడే స్థానిక వ్యాపారులతో ముచ్చటించారు. టవర్ సర్కిల్ లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే...వందేమాతరం ఆలపించకుండా సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే అడ్డుకునే ప్రయత్నం చేయడం దారుణం. వారి వ్యవహార శైలిని చూసి దేశ ప్రజలంతా ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇది సిగ్గు చేటు. వందేమాతరం బీజేపీకో, వ్యక్తికో సంబంధించినది కాదు. ఈ దేశానికి గౌరవం ఇవ్వడం. ఆనాడు బ్రిటీష్ వాళ్లు వందేమాతరం గీతాన్ని చూసి భయపడింది. ఈనాడు కాంగ్రెసోళ్లు వందేమాతరం పూర్తి గీతాన్ని చూసి వణికిపోతోంది. వందేమాతరం గీతంతో బ్రిటీషర్లను తరిమికొట్టిన చరిత్ర ఉంది. సోనియాగాంధీ ఇటలీ నుండి ఎల్లలు దాటి భారత్ కు వచ్చినంత మాత్రాన దేశ భక్తి అన్పించుకోదు. ఈ దేశ వేల ఏళ్ల చరిత్ర, సంస్కృతి, విలువలను తెలుసుకుని పాటించడమే దేశభక్తి. మేమే స్వాతంత్ర్యం తెచ్చామని గప్పాలు కొట్టే కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీకి ఒకసారి స్వాతంత్ర్యం కోసం పోరాడి బలిదానాలు చేసిన చరిత్రను చెప్పం.కాంగ్రెస్ పార్టీ దేశభక్తిపైనా సెన్సార్ షిప్ విధిస్తోందా? ఇంతకంటే మూర్ఖత్వం మరొకటి కాదు. ఈ దేశంలో జాతీయ పతాకం కోసం, వందేమాతరం కోసం ఉద్యమాలు చేసిన మహనీయులు ఎందరో ఉన్నారు. వందేమాతరాన్ని అవమానించడమే మహనీయులను అవమానించడమే.వందేమాతరాన్ని కాంగ్రెస్ అడ్డుకుంటే ఎంఐఎం పార్టీ ఏకంగా బహిష్కరిస్తోంది. ఈ రెండు పార్టీలకు దేశభక్తి లేదు. తక్షణమే కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలి. దీనిపైన కాంగ్రెస్ నాయకత్వం స్పందించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. పార్లమెంట్ లో చట్టం చేసిన తరువాత వందేమాతరం గీతాన్ని అడ్డుకోవడం ముమ్మాటికీ అవమానించడమే. ఎంఐఎం నేతలు సైతం వందేమాతరం గీతాలాపనను మళ్లీ అవమానిస్తే... ఈసారి హైదరాబాద్ పాతబస్తీ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్దే లక్షలాది మందితో సామూహికంగా వందేమాతరం ఆలపిస్తాం. చెవుల్లో దూది పెట్టుకున్నా గీతం వినపడేలా చేస్తాం. ఎవరు అడ్డుకుంటారో చూస్తాం.ఎంఐఎం పార్టీకి వందేమాతరం గీతాన్ని ఆలపించాలనే దేశభక్తి లేదు. గతంలో ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ లో ఇండియా గెలిస్తే... నల్ల జెండాలు పట్టుకునే నిరసన తెలిపిన నీచమైన చరిత్ర ఎంఐఎం నేతలది. ఆనాడు ఎంఐఎం నేతలకు ఏ విధమైన గుణపాఠం చెప్పామో మీ అందరికీ తెలుసు. ఎంఐఎం అధినేత ఒవైసీ కాలేజీ ఉగ్రవాదులకు అడ్డాగా మారింది. గతంలో ఉగ్రవాది ఆ కాలేజీలో పట్టుబడ్డ విషయం మీ అందరికీ తెలుసు. అట్లాంటి ఎంఐఎంతోపాటు ఆ పార్టీకి వత్తాసు పలుకుతున్న కాంగ్రెస్ ను కూడా ఈ దేశం నుండి తరిమికొట్టాల్సిన అవసరం ఉంది.

# ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపునకు కుట్ర బీజేపీ కేంద్ర ప్రభుత్వంపై మంత్రి జూపల్లి ధ్వజం

- ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంది
- అర్హులైన ఓటర్ల పేర్లు అనమాలీస్ జాబితాలో ఉండే అవకాశం
- నోటీసుల కోసం ఎదురుచూడకుండా ఆధారాలతో ఫారం-7 సమర్పించాలి: మంత్రి జూపల్లి




**సిర్పూర్, వెలుతురు ఆగస్టు 18:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఫేజ్-2 ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఎస్ఐఆర్ ఫేజ్-2 సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొని దిశానిర్దేశం చేశారు. బూత్ లెవెల్ ఏజెంట్లు, సూపర్‌వైజర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో 84,990 అనమాలీస్, 48,139 ఓట్లు తొలగించనున్న జాబితాలో ఉన్నాయని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న వారి ఓట్లు కూడా అనమాలీస్ జాబితాలో ఉండే అవకాశం ఉన్నందున కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మన ఓటును మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని స్పష్టం చేశారు.పట్టణ, డివిజన్, మండల, గ్రామీణ, బూత్ స్థాయిలో నిరంతరం సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఓటర్లతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి నోటీసులకు సమర్థంగా సమాధానం ఇవ్వాలన్నారు. నోటీసులు వచ్చే వరకు వేచి చూడకుండా ఫారం-7ను నింపి, సంబంధిత ఆధార పత్రాలను జతచేసి అధికారులకు సమర్పించాలని సూచించారు. నోటీసుల కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదన్నారు. తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్న బూత్ లెవెల్ ఏజెంట్లను మంత్రి అభినందించారు.

**భారీగా ఓట్లు తొలగించే ప్రయత్నాలు: మంత్రి**

అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో పెద్ద ఎత్తున ఓట్లను తొలగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. తెలంగాణలోనూ భారీ సంఖ్యలో ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని అన్నారు. అందువల్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండి అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలతో పాటు ఇతర రంగాల్లో అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి శ్యాంనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు: ట్యాంక్ బండ్ పై ఘన నివాళి

- హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 18:**

గౌండ్ల ఆరాధ్య దేవుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు.హిమాయత్ నగర్ డివిజన్‌లో ప్రత్యేక కార్యక్రమాలుఈ వేడుకలను పురస్కరించుకుని హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. డివిజన్‌లోని వై జంక్షన్ వద్ద పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



**భారీ పాదయాత్రగా ట్యాంక్ బండ్‌కు తరలివెళ్లిన శ్రేణులు**

ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం రాష్ట్ర నాయకులు, గౌడ్ హాస్టల్ అధ్యక్షులైన చక్రవర్తి గౌడ్ తో పాటు మహాలక్ష్మి రామన్ గౌడ్ గారు పాల్గొన్నారు. వై జంక్షన్ నుండి ట్యాంక్ బండ్ వద్ద విగ్రహావిష్కరణ వేదిక వరకు పెద్ద ఎత్తున పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో గౌడ్ సంఘాల నాయకులు, డివిజన్‌కు చెందిన గౌడ్ ప్రముఖులు గౌడ్ హాస్టల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని తమ నివాళులు అర్పించారు.

# జనసేన పార్టీ

సమాజానికి సేవే మా ధ్యేయం - దేశానికి మార్పే మా లక్ష్యం

# తెలంగాణ యువతకు మహిళలకు ఆహ్వానం!

ధైర్యం మీలో ఉంది...
మార్పు మీతో మొదలవాలి!

సమాజ సేవ
యువతకు అవకాశాలు
మహిళలకు గౌరవం & శక్తివంతం

జనసేనతో కలసి ఒక కొత్త తెలంగాణ కోసం
ముందుకు రండి!

## మీ కోసం ఈ ఉద్యమం:

- తెలంగాణ భవిష్యత్తు కోసం
- ఉద్యోగ, విద్య, అభివృద్ధి కోసం
- మహిళా భద్రత & సమానత్వం కోసం
- పారదర్శక పాలన & అవినీతిరహిత సమాజం కోసం

రండి...
చేయూత ఇవ్వండి...
మార్పు తీసుకురండి!






## Hyndavireddy పండెం

జనసేన పార్టీ రాష్ట్ర నాయకురాలు

ఈ రోజు చేరండి – రేపటి తెలంగాణను తీర్చిదిద్దండి!

పార్టీతో జతకండి
సేవలో భాగస్వామ్యం అవ్వండి
జనసేన కోసం ముందుకు రండి

జనసేనలో చేరండి!
మార్పు మన చేతుల్లోనే!


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com